స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 92 : : హైదరాబాద్, సోమవారం 10 - 4 - 1961 : : 4 పేజీలు 7 నయాపైసలు

101385

దక్షిణ వియత్నాంలో ప్రశాంతంగా ఎన్నికలు

సైగాన్, ఏప్రిల్ 9. దక్షిణ వియత్నాం రిపబ్లిక్‌గా రూపొందిన తరువాత 6 సంవత్సరాలకు మొదటిసారిగా యీవేళ వయోజన విద్యా ప్రాతిపదికపై ఎన్నికలు జరిగాయి. అధ్యక్షపదవికి ముగ్గురు, ఉపాధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ చేశారు. అధ్యక్షుడు నోదిన్ దియం, ఉపాధ్యక్షుడు నూయెన్ గావ్‌లు తిరిగి ఆయా పదవులకు పోటీ చేశారు ఓటింగ్ ప్రశాంతంగానే సాగింది. ఓటరు ఫొటోగ్రాఫుండే గుర్తింపు పత్రం పద్ధతి యీ ఎన్నికల్లో అనుసరించ బడింది. ఫలితాలు బహుశా రేపు వెల్వడవచ్చు నని తెలుస్తున్నది.

మైసూర్ గవర్నరు విదేశ పర్యటన

బెంగుళూరు, ఏప్రిల్ 9: మైసూర్ గవర్నర్ శ్రీ జయచామరాజ ఒడయర్ 10 వారాల ఉపన్యాస పర్యటనపై అమెరికా, రష్యా, తదితర ఐరోపా దేశాలకు రేపు బయలుదేరి వెళ్ళుతున్నారు. ఆయన పది కేంద్రాల్లో పది ఉపన్యాసాలిస్తారు. తటస్థ విధాన సిద్ధాంతం, నిత్యజీవన సిద్ధాంతం, భారతదేశ పారిశ్రామికీకరణాలను గురించి ఆయన ఉపన్యసిస్తారట. అమెరికాలో ఆయన అనేక పరిశ్రమల్ని, ఐక్యరాజ్య సమితిని సందర్శిస్తారు.

వెర్వోర్డ్ విధానం మారడానికి అంతర్జాతీయ ఆంక్షలే అవసరం

నదీజలాల వివాదం: విధానం మారలేదు

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రకటనను ఖండిస్తూ మంత్రి శ్రీ అల్లూరి స్పష్టీకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 9

గోదావరీ, కృష్ణానదీ జలాల పంపిణీ వివాదంపై రాష్ట్ర ప్రభుత్వ విధానంలో యేమాత్రం మార్పులేదని రాష్ట్ర పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడన్నారు. 1951 ఒప్పందాన్ని తిరుగతోడే విషయంలో కేంద్రప్రయత్నానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోకుండా ఉండాల్సింది అంటూ శ్రీ తెన్నేటి విశ్వనాథం చేసిన ఒక ప్రకటన ఆధారంగా నేడు శ్రీ అల్లూరి రాష్ట్రప్రభుత్వ స్థిరత్వాన్ని పునరుద్ఘాటించారు.

ప్రస్తుతం శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద పర్యటనలో ఉన్నారు. నదీజలాల వివాదాన్ని గురించి శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రకటనను ఆయన పత్రికల్లో చూశారు.

గోదావరీ కృష్ణానదీజలాల పంపిణీ సమస్య విషయంలో తాను రాష్ట్ర శాసనసభలోను, శాసనమండలిలోను ప్రభుత్వ విధానాన్ని స్పష్టీకరించి తీర్మానసరి చానినుండి భిన్న పదతి వవలంబించనదేమీలేదనీ రాష్ట్ర విధానంలో ఏదో మార్పు వచ్చినట్లు తెన్నేటం పరై వదిశాదని శ్రీ అల్లూరి నేడు శాంచించిన ప్రకటనలో తిరిగి స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యం సాంఘిక న్యాయంపట్ల విశ్వాసం

గణతంత్ర పరిషత్తు ఎన్నికల ప్రణాళికలో వెల్లడి

కటక్, ఏప్రిల్ 9

గణతంత్ర పరిషత్తు తన ఎన్నికల మానిఫెస్టోలో ప్రజాస్వామ్యమరియు సాంఘిక న్యాయంపట్ల విశ్వాసాన్ని ప్రకటించింది. ఒరిస్సాలో జరిగే మధ్యాంతర ఎన్నికలలో కాంగ్రెస్‌కు ప్రధాన ప్రతిపక్షం ఇదే. పబ్లిక్ రంగమైనా ప్రయివేటు రంగమైనా సాంఘిక సంక్షేమం దృష్ట్యా చూడవలసిన వేనని ఒరిస్సా రాష్ట్రాన్ని మధ్యరకం మరియు భారీపరిశ్రమల స్థాపించడం ద్వారా తీవ్రగతిన అభివృద్ధిచేయాలని అందుకు గణతంత్ర పరిషత్ కృషి చేస్తుందని ఈ ఎన్నికల ప్రణాళికలో పేర్కొనబడినది.

హంగెరి, టిబెట్ సమస్యలు

సమితి జనరల్ అసెంబ్లీలో చర్చించబడాలని పట్టుదల

న్యూయార్క్, ఏప్రిల్ 9

యు. ఎన్. జనరల్ అసెంబ్లీలో హంగేరీ, టిబెట్ పరిస్థితులకు గురించి సోవియట్ ప్రతినిధి చర్చించరాదని కోరుతున్నా వీనిని గూర్చి చర్చించాలని అమెరికా పట్టుబడుతున్నట్లు నిన్న వెల్లడైంది.

కాంగో వ్యవహారంపై అసెంబ్లీలో సాగుతున్న చర్చ పూర్తియై పోర్చుగీసు అంగోలా పరిస్థితులపై చర్చ ప్రారంభించుటకు ముందు యీ రెండు అంశములను గురించి ఆలోచించడానికి కాలవ్యవధి కావాలని అమెరికా కోరినట్లు తెలుస్తున్నది.

లియోపాల్డ్‌విల్‌కు భారత దళం రాక

లియోపాల్డ్‌విల్, ఏప్రిల్ 9

ఐక్యరాజ్యసమితి కాంగో దళాల్లో పనిచేయడానికి పంపబడిన భారత సైనికుల్లో మొదటిజట్టు 150 మంది నేడు లియోపాల్డ్‌విల్ చేరారు.

అసలు వీరు కామినా స్థావరం వెళ్లాల్సిఉంది. కాని యిటీవలి సమితి ఉత్తర్వుల ప్రకారం వీరు లియోపాల్డ్‌విల్ చేర్చబడ్డారు.

చెమట, మలినము మీకు శత్రువులు

మీ దుస్తుల

జీవితాన్ని నాశనం చేయటానికి వీటికి అవకాశం ఇవ్వకండి.

క్రమపద్ధతిలో తరచుగా

డ్రై - క్లీనింగ్

తప్పక వీటినుంచి మీ దుస్తులను కాపాడును.

మీ దుస్తులను పంపండి

ఫ్యాషన్స్

ఎలక్ట్రిక్ - డ్రై - క్లీనర్స్

★ ★ ★

క్వాలిటీ క్లీనర్స్

(A. A.)

దక్షిణాఫ్రికా శ్వేతేతరనాయకుల దృఢాభిప్రాయం

తమ విధానం వదలకుండా ప్రపంచాన్నయినా ఎదిరిస్తామని దక్షిణాఫ్రికా విద్యామంత్రిప్రసంగం

జోహాన్స్‌బర్గు, ఏప్రిల్ 9

జాతి విద్వేష విధానాన్ని వదులుకోడానికి ఇష్టంలేక కామన్‌వెల్తునుండే వైదొలుగుతున్న దక్షిణాఫ్రికాను అంతర్జాతీయ స్థాయిలో ఆంక్షలకు గురిచేయడం త్వరలోనే జరుగుతుందని అనుకుంటున్నారు. దక్షిణాఫ్రికా ప్రభుత్వ విధానంలో మార్పు రావాలంటే కేవలం దేశీయ ఉద్యమంవల్ల లాభం ఉండదనీ అది హింసాపూర్వకంగా బలప్రయోగరూపం దాల్చవచ్చునని అందువల్ల అంతర్జాతీయ స్థాయిలో దక్షిణాఫ్రికానుపట్టి పల్లార్చాలనీ దక్షిణాఫ్రికా శ్వేతేతర నాయకులు భావిస్తున్నారు.

దక్షిణాఫ్రికా యునైటెడ్ ఫ్రంట్ తరపున ప్రతి దేశానికి ప్రతినిధులు పంపబడుతున్నారు. తక్షణమే దక్షిణాఫ్రికాపై ఆంక్షల ప్రయోగాన్ని ఫ్రంట్ కోరుతున్నది.

దక్షిణాఫ్రికా పట్ల ఆర్థికమైన ఆంక్షలేకాక నూనె సప్లయిలు నిలిపివేయాలనీ దౌత్య సంబంధాలు తెగత్రెంపులు కావించబడాలనీ, దక్షిణాఫ్రికా నౌకలను విమానాలను తమతమ రేవులకు విమానాశ్రయాలకు రాకుండా నిరోధించాలనీ, వాణిజ్యం పూర్తిగా బందుచేయబడాలనీ ఫ్రంట్ సూచిస్తున్నది.

ఈ ప్రతిపాదనలు అంతర్జాతీయంగా అమలు జరిగేట్లయితే వెర్వోర్డు ప్రభుత్వం లొంగివచ్చి అహింసా పద్ధతిలో జాతి విచక్షణకు తిలోదకాలు యివ్వగలదని శ్వేతేతర నాయకులు భావిస్తున్నారు

దక్షిణాఫ్రికా ప్రభుత్వం కూడా జాతి విచక్షణ విధానాన్ని వదలరాదని తీవ్రమైన పట్టుదలతోనే ఉన్నట్లు యిటీవల దక్షిణాఫ్రికా విద్యామంత్రి జాన్ వార్‌స్టర్ దక్షిణాఫ్రికా పార్లమెంటులో చేసిన ప్రసంగాన్నిబట్టి తెలుస్తున్నది. శ్వేతజాతుల ఐక్యత నిలవాలంటే జాతి విచక్షణ విధానం అమలులో ఉండాల్సిందేననీ యిందుకై అవసరమైతే యావత్తు ప్రపంచాన్నయినా ఎదిరించి నిలవాల్సిందేనని ఆ మంత్రి ప్రసంగించాడు. ప్రతిపక్షాలవారి బెదరింపుల ప్రకారం జాతి విచక్షణవల్ల దక్షిణాఫ్రికా జాతి యే నాశనమయ్యేట్లయితే అందుకైనా సిద్ధమేననీ ఆదిజాతి దురదృష్టమే అవుతుందిగాని దోష ఫలితం కాదనీకూడా ఆ మంత్రి వాదించాడు

కుటుంబ నియంత్రణ

బెంగుళూర్, ఏప్రిల్ 9

కుటుంబ నియంత్రణను తొలుత మంత్రులు ఆచరణలో పెట్టి ప్రజలకు మార్గ దర్శకులు కావాలి అని మైసూర్ శాసన సభలో మొహానిస్ (కాంగ్రెస్) కోరాడు.

ప్రతి నెలా ఏదో ఒకమంత్రి లేక డిప్యూటిమంత్రిఇంట మగశిశువో ఆడశిశువో పుట్టినట్టు వార్తలు వస్తుంటాయి. మంత్రులకు కుటుంబ నియంత్రణను అమలు పరచాల్సిన అవసరం ఉన్నదాని లేదాని అని ప్రశ్నించాడు ఈతను,

దీనికి ఆరోగ్యమంత్రి కె.కె. హెగ్డే సమాధానమిస్తూ మంత్రులు కుటుంబ నియంత్రణను అనుసరించక పోవడానికి కారణం మత విశ్వాసాలై ఉండవచ్చు నన్నాడు. ఆర్మూగం (ఇండి) మంత్రులు బోధచేయడానికే గాని ఆచరణలో పెట్టడానికి కాదు అని చమత్కరించాడు.

అజీజ్‌పురా సమీపాన ఘోరమైన హత్య

హైదరాబాద్, ఏప్రిల్ 9

హైదరాబాద్‌జిల్లా వాన్పింగ్‌లోని అజీజ్‌పురా సమీపమున మొన్న పాండు అను 35 సంవత్సరాల వ్యక్తి శవం పడియుండగా పోలీసులుచూచి పరిశోధన వారంభించిరి. కాని ఇంతవరకు ఎవరూ పట్టుబడలేదు. పాండు శరీరము పెక్కుగాయాలతో కూడుకొని యుండి. అవి ఒక వాడిఅయిన కత్తితో కలిగించబడినవని ఆతనిని ఎవరో హత్యచేశారని పోలీస్‌వలన తెలుయుచున్నది.

పార్టీ రాజకీయాలకు అతీతంగా కార్మిక సంఘాలు

ప్రజాస్వామ్య పరిపోషణకు అవసరమని శ్రీ జగజీవన్‌రామ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

ప్రజాస్వామ్య వాతావరణ పరిపోషణకు రాజకీయ పార్టీల ప్రాబల్యానికి అతీతంగా ఉండే కార్మిక సంఘాలు ఆవశ్యకములని కేంద్ర రైల్వే మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ పేర్కొన్నారు.

స్వేచ్ఛాయుతమైనపత్రికలున్యాయవ్యవస్థలకు వలెనే ప్రజాస్వామ్యానికి, పార్టీ రాజకీయాలకు అతీతమైన కార్మిక సంఘాలు కావాలని వీరన్నారు.

బహిరంగంగా తమ మధ్యగల జాతీయ విభేదాల అంగీకరించే లేక ప్రకటించే సంఘాలకు ప్రభుత్వము ప్రాధాన్య మివ్వాలని ప్రజాస్వామ్య పరిపోషణకు ఇట్టి జాతీయ అభిప్రాయ భేదాలు తోడ్పడుతాయని ఐతే అభిప్రాయ భేదాలనేవి క్రమబద్ధంగా న్యాయమైనవిగా ఉండాలని శ్రీ జగజీవన్‌రామ్ సూచించారు.

శ్రీ జగజీవన్‌రామ్ ఎనిమిదిరోజుల పాటు జరిగేఆగ్నేయ ఆసియా చర్చాగోష్ఠికి ప్రారంభోత్సవం చేశారు. ఈ గోష్ఠి పారిశ్రామిక సంబంధాల పరిపోషణలో ప్రభుత్వపాత్ర అనే విషయంపై జరుగుతున్నది. దీనినిఆసియా ఫ్రేడ్ యూనియన్ కాలేజి వారు ఏర్పాటు చేశారు. ఇందుపాల్గొనడానికి మలయాఫిలిప్పైన్స్, సిలోన్, ఇండియా, పాకిస్తాన్‌లనుండి 85మంది దెలిగేట్లు వచ్చారు.

రష్యాభారతదేశాలమైత్రి

కలకాలం వర్ధిల్లాలని సుస్లోవ్ ఆకాంక్ష

విజయవాడ, ఏప్రిల్ 9

రష్యా-భారతదేశాల మధ్య కలకాలంమిత్రత్వంపరస్పర గౌరవమర్యాదలు నెలకొనుటకుభారతప్రజపరాయిపాలననుంచి విముక్తిచెంది స్వతంత్రులౌతారని ఎప్పుడో లెనిన్ తెలిపారని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి మైకెల్ సుస్లోవ్ నిన్న భారత కమ్యూనిస్టు పార్టీ ఆరవ మహాసభలో చేసిన ప్రసంగంలో పేర్కొన్నారు.

భారత ప్రజల మాదిరిగానే విదేశీ ప్రభుత్వాల క్రింద వున్న మిగతా దేశాల ప్రజలు కూడ సర్వ స్వతంత్రులైన రోజున సోవియట్ ప్రజలంతా ఆనందిస్తారని ఆయన అన్నారు.

శ్రీ సుస్లోవ్ యింకా తమ ప్రసంగంలో రష్యా విప్లవం నాటినుంచి నేటి వరకు ప్రజలసమస్యలనిన్నప్రపంచ పరిస్థితులను సమీక్షించారు.

లావోస్‌పై అంతర్జాతీయ కమీషన్

పనిచేయడానికి కెనడా సంసిద్ధత

మాంట్రియల్, ఏప్రిల్ 9

లావోస్ సమస్యపై అంతర్జాతీయ కమీషన్‌లో పనిచేయడానికి కోరే పక్షంలో కెనడా అంగీకరించుటకు సంసిద్ధమై వున్నదని ఆదేశ ప్రధాని జాన్ డిఫెన్ బేకర్ నిన్న యిక్కడ అన్నారు.

కెనడా ఇండో-చైనా అంతర్జాతీయ వ్యవహారాల కంట్రోల్ కమిషన్‌లో పనిచేసి అనుభవం సంపాదించిందని దాని దృష్ట్యా విశ్వశాంతి సాధించడానికి పరిస్థితులను దిద్దుటలో యితోధికంగా కృషిచేయ సంకల్పించిందని ఆయన చెప్పారు.

లావోస్‌లో పోరాటం

వియన్‌టైన్, ఏప్రిల్ 9

లావోస్ తిరుగుబాటుదారుల 8 సైనిక దళాలు శుక్రవారంనాడు మధ్య లావోస్‌లోని కాంఖాట్ నైరృతి దిక్కు ప్రాంతాన పోరు సల్పాయని, యిది వియట్నాంకు చెందినవేనని లావోషియన్ ప్రభుత్వ ప్రకటన తెల్పుతున్నది.

ఈ సైనిక దళాలు ఉత్తర వియత్నాంకు చెందినవని, వీటికి గెరిల్లా దళాల మద్దతు వున్నదని, చివరకు యీ పోరాటం విరమించబడిందని దీనిలో శత్రువులకు అపారమైన నష్టం కల్గిందని తెలుస్తున్నది. శత్రువులు పోరాటంలో మృతిచెందిన, గాయపడిన తమవారల తీసుకొని పారిపోయారు.

సమితి దళాలతో కటాంగా సేనపోరు

కబాలో స్థావరంపద యుద్ధంలో సమితికి చెందిన ఒకరి మృతి, 5 గురికి గాయాలు

ఎలిజబెత్‌విల్, ఏప్రి 9

ఉత్తర కటాంగాలోని కబాలో రైల్వే సావరంలో నిన్న సమితి దళాలకు,కటాంగా దళాలకు మధ్య కాల్పులు జరిగి ఒక ఇథోపియా (సమితి) సైనికుడు మరణించాడు, మరో 5 గురు గాయపడ్డారు.

ఈ విషయాన్ని నేడు సమితి ప్రతినిధి ఒకరు వెల్లడించారు. కటాంగా దళాల్లోకూడా కొన్ని నష్టములు సంభవించాయిగాని, వివరములు తెలియవని ఆతడు చెప్పాడు.

ఉత్తర కటాంగా రైల్వే స్థావరధీ కబాలోను గత జనవరి నుండి స్వారనములో ఉంచుకొన్న బలూబా తెగ వారి నుండి కటాంగా దళాలు స్వాధీనము చేసుకొన్ననాటి నుండి- గత శుక్రవారం- సమితి దళాలకూ కటాంగా దళాలకు మధ్య పోరాటం ఆరంభమైనదట. చివరకు ఇథోపియా దళాలు కబాలో నగరాన్ని స్వాధీన పరుచుకున్నాయి. (ఈ వార్త విడిగా యివ్వబడింది- సం॥) నగరాన్ని రక్షించేందుకు 400 ఇథోపియా దళములు అక్కడఉంచబడినవి.

ఒకవేళ పరిస్థితి విషమించి ఇంకా దళాలు అవసరమైతే సమితి తరపున కామినా స్థావరంలో నిలువబడిన భారత దళాలనుపిలిపించడం జరుగవచ్చునని కూడా సమితి ప్రతినిధి అన్నాడు.

కాలివేళ్లతో పరీక్షల వ్రాసిన విద్యార్థి!

నాగపూర్, ఏప్రిల్ 9

ఇరువదియొక్క సంవత్సరాల వయస్సుగల యాదవ్ మహేశ్‌రామ్ కాలివేళ్ళతో ఫౌంటెన్ కలాన్ని పట్టుకొని తన పరీక్ష పేపర్ల వ్రాశారు. ఈతనిది ధంధా జిల్లాలోని తుమ్యార్ గ్రామం; పుట్టుకతోనే కళ్ళులేవు. వికలాంగులు పరీక్షల్లో కూర్చోవడానికి వేరే వ్రాసేవాళ్ళ సహాయం అనుమతింపబడుతుంది. అట్టి సహాయం కోరకుండానే అన్ని ప్రశ్నలకు కాలివేళ్ళతో పెన్‌ను పట్టుకొని సమాధానాల వ్రాశారు.

కజగంలో ముసలం

మాజీ అధ్యక్షుడు సంపత్, మరికొందరు రాజీనామా

మద్రాసు, ఏప్రిల్ 9

ద్రవిడమున్నేట్రకజగం మాజీ అధ్యక్షుడు శ్రీ ఇ. వి. కె. సంపత్ తాను పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా ఇచ్చానని తెలిపారు.

తానుకాక మరో 110 మంది కూడా రాజీనామా చేశారని ఆయన అన్నారు, వారిలో మద్రాసు (కజగం) మేయర్ వి. మునిస్వామి, 5 గురు ఎం. ఎల్. ఏ. లు కూడా ఉన్నారు.

ప్రధాని నెహ్రూ డార్జిలింగ్ రాక

డార్జిలింగ్, ఏప్రిల్ 9

భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీవేళ కుమారై శ్రీమతి ఇందిరా గాంధీతోసహా మూడు దినాల పర్యటనపై డార్జిలింగ్ చేరారు. ఆయన ఏర్‌ఫోర్స్ వైకౌంట్ విమానంలో బాగ్‌డోగ్రా విమానాశ్రయం చేరి అక్కడనుండి కారులో డార్జిలింగ్ వచ్చారు. ఆయన రాజభవన్‌లో బసచేస్తున్నారు.

విమానాశ్రయంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ ప్రధానినెహ్రూకు స్వాగతమిచ్చారు. డార్జిలింగ్‌లో టిబెట్ శరణార్థులు ఆయనకు స్వాగతం చెప్పారు.

ఈ ఉదయం సిలుగురి రైల్వే స్టేషన్‌లో రెరుబారి మార్పిడిని వ్యతిరేకిస్తూ ప్రధాని నెహ్రూకు నల్ల జండాలు ప్రదర్శించడానికి రెరుబారి ప్రాంతంనుండి వచ్చిన వందమందికి పైగా ప్రదర్శకుల్ని పోలీసులు అరెస్టు చేశారని తెలిసింది.

కమ్యూనిస్టు పార్టీ సభలు;

కార్యక్రమ తీర్మానరచన కొత్త జాతీయ కౌన్సిల్‌కు వదులుతూ నిర్ణయం

విజయవాడ, ఏప్రిల్ 9

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని ఇదమిత్థంగా నిర్ధారించే ముసాయిదా తీర్మానంమీద దాదాపు 12 గంటలసేపు చర్చ జరిగినప్పటికీ ఏకాభిప్రాయం కుదరక లుముంబానగర్‌లో జరుగుతున్న భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభల్లో ఆ విషయం వాయిదా వేయబడింది.

గత శుక్రవారంనాడు మహాసభలు ప్రారంభమైనాటి నుండి కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు పార్టీ కార్యక్రమంపై ఏకాభిప్రాయానికి రాజాలకపోతున్నారు.

పార్టీ విధానంపట్ల అభిప్రాయ భేదం లేదుటగాని, ఏ అంశానికి ప్రాధాన్యం యివ్వాలన్న విషయములో మాత్రం అభిప్రాయాలు కలవడములేదని ఒక పార్టీ ప్రతినిధి నేడు తెలిపారు.

మహాసభలో అతివాద, మితవాద వర్గాలు రెండూ రెండు ముసాయిదాలను ప్రవేశపెట్టాయి. జనతా ప్రజాస్వామ్య నిర్మాణం ఒక దశలో అవసరమేనని రెండు వర్గాలూ భావిస్తున్నప్పటికీ, జాతీయ ప్రజాస్వామ్య నినాదాన్ని ఎప్పుడు చేపట్టాలన్న విషయమై ఏకాభిప్రాయం కుదరడము లేదట.

అందువల్ల మహాసభలో యీ కార్యక్రమ తీర్మానం ఆమోదింపబడడము అసాధ్యమని తోచి, యీ మహాసభలో ఎన్నుకోబడే భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ ఒక కార్యక్రమ తీర్మానాన్ని తయారు చేసి, పార్టీ యీనిట్ల ముందుంచాలని చివరకు నిర్ణయించబడింది. ఈ కార్యక్రమం తేలేవరకూ కమ్యూనిస్టుపార్టీ అమృతసర్ తీర్మానమపారమే వర్తిస్తుందట.

గవర్నమెంట్ ఆటగాడు- బడిపంతుళ్లు కాలిబంతులు

గద్వాల హైస్కూలు ప్రధానోపాధ్యాయుల వీడ్కోలు సభలో ఉపన్యాసకుల వ్యాఖ్యలు

(మా. వి.)

గద్వాల, ఏప్రిల్ 9

కడచేదిన గద్వాల ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మేడిపాటి సూరిరెడ్డిగారికి రిటైర్ అయ్యే సందర్భంలో గద్వాల పాఠశాలల అధ్యాపకబృందం, పూర్వ విద్యార్థులూ, ప్రస్తుతవిద్యార్థులూ వీడ్కోలు సన్మానసభ జరిపినారు. సమావేశమునకు స్థానిక రాజకీయవాదులు మాత్రం యెవరూ రాలేదు. స్థానిక న్యాయవాదులూ వివిధ కళాశాలల అధ్యాపకులూ, రచయితలూ విలేఖరులూవివిధప్రభుత్వాధికారులూ అనేకులు పాల్గొన్నారు. అతిథులకు విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు తేనీటివిందుచేశాయి.

శ్రీ సూరిరెడ్డిగారిని వారి నివాసం నుండి మేళతాళములతో ఊరేగిస్తూ పాఠశాల భవనమునకు పిలుచుకొని వచ్చారు. ఈసన్మానసందర్భంలో శ్రీ రెడ్డిగారి పూర్వవిద్యార్థి శ్రీ వి. కృష్ణమూర్తి వకీలుగారు వెండిగ్లాసు నూ గద్వాలచైర్‌మన్ శ్రీ పి.బి.నాయుడు నూతన శాల్లను, పాఠశాల ఉపాధ్యాయ, విద్యార్థిసంఘాలు బంగారు పతకమునూ, ఒక పూర్వవిద్యార్థిని ఖద్దరు శాల్లనూ సభలో బహూకరించారు.

సన్మానసభ పూర్వవిద్యార్థి శ్రీ కె. వాణేంద్రుడు వకీలుగారి అధ్యక్షతలో జరిగినది. పాఠశాల బాలికల స్వాగత కవితతో సభ ఆరంభమైనది. విద్యార్థుల సన్మానపత్రం శ్రీ లక్ష్మణాచారిగారు చదివి సమర్పించారు. విద్యార్థి శ్రీ సయ్యద్ పాషా కవితారూపంలో భక్త్యంజలి సమర్పించారు.

పూర్వోపాధ్యాయులు శ్రీ గోపాలరావుగారు తమప్రసంగంలో శ్రీ సూరిరెడ్డిగారి విద్యార్థులు నేడు దేశంలో అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ వున్నారన్నారు.

పూర్వ విద్యార్థి శ్రీ జి. వాగన్న వకీలుగారు తమప్రసంగంలో శ్రీ రెడ్డిగారు విద్యాబోధన కొలతబద్దెవు చదువుగాకాక భావిపౌరులనుతయారు చేయాలన్న లక్ష్యంతో శిక్షణయిచ్చారన్నారు.

పూర్వ ఉర్దూ అధ్యాపకులు శ్రీ మౌల్వీ సయ్యద్ హుసేన్‌గారు తొడిటిచర్లతో శ్రీ సూరిరెడ్డిగారి సమభావనా వైశిష్ట్యాన్ని వివరించారు.

పూర్వవిద్యార్థి శ్రీ పండరినాథ్‌గారు మాట్లాడుతూ జాతీయభావుకత, సంఘసంస్కరణలగురించి వట్టిమాటలు కాకుండా శ్రీ సూరిరెడ్డిగారు గద్వాలకు వచ్చినతర్వాత క్రయిస్తయువతిని ద్వితీయ కళత్రంగా వివాహంచేసుకొని ఆదర్శంగా, సమభావన ప్రదర్శించారన్నారు.

మాస్టర్ సయ్యదలిగారు మాట్లాడుతూ విద్యార్థులసంఖ్యనూ, పరీక్షా ఫలితాలసంఖ్యలనే కాకుండా పాఠశాలను సర్వవిధముల అభివృద్ధిచేసినారిటైరయ్యేకాలంలో శ్రీ సూరిరెడ్డిగారికి అనూహ్యంగా ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ వచ్చిందంటూ యెతమాట్లాడినా బడిపంతుళ్ళు కాలిబంతులలాంటి వారని ప్రభుత్వం అనే ఆటగాడెటు తంతే అటు పోవలసినదే యీనాడు టీచరైన వాడు అన్నాడు.

శ్రీ సూరిరెడ్డిగారు తమసమాధానంలో "వక్తలు వాత్సల్యం కొద్దీ అతి

నాల్గవ పేజీ చూడుడు)

925 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు సంకల్పం

హైదరాబాద్, ఏప్రిల్ 9

మూడవ ప్రణాళిక కాలంలో 925 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తరింప ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్దేశిస్తున్నది. పరిమితమైన తన ఆర్థికసితినిబట్టి విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణ కార్యక్రమాన్ని ఈబోర్డు చేపటిఅమలు పరుస్తున్నది.

1961-62 లో బోర్డు అవసరమైన ధనాన్ని ప్రభుత్వం సమకూర్చగలదని బోర్డుప్రతినిధి ఒకరు ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

బోర్డుయొక్క 1960-61 సంవత్సరపు వార్షిక ఆర్థిక నివేదికలోఈదిగువ అంశాలుకలవు:—

1960-61 లో బోర్డు పెట్టుబడి ఖర్చులు సవరించబడిన అంచనాల ప్రకారం రు. 526.474 లక్షలనుండి రు. 538 490 లక్షలకు పెంచబడినవి. 1961-62 బడ్జెట్‌లో రు. 885.262 లక్షలు పెట్టుబడి ఖర్చులుగా ప్రత్యేకింపబడినవి.

ఈబోర్డు రు. 87,992 లక్షల డిప్రిసియేషన్ రిజర్వుఫండ్ మరియుస్పెషల్ రిజర్వు ఫండ్ నుండి విడుదలచేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరినది.

1960-61 లో బోర్డు ఆదాయం సవరించబడిన అంచనాల ప్రకారము రు. 656.10 లక్షలు 1961-62 లో రు. 746.88 లక్షలు ఆదాయం రాగలదని అంచనా వేయబడినది.

టెలివిజను ద్వారా విద్యాబోధన

సాధ్యా సాధ్యాల పరిశీలన

ఈ నాటికి ప్రపంచంలో 14 శాతం ప్రజలు నిరక్షరాస్యులు. సాంప్రదాయక బోధనాపద్ధతులు నేటి అవసరాలకు తగినట్లుగా లేవు. అందుకని టెలివిజన్ ద్వారా విద్యాబోధనావకాశాలను గురించి విద్యావేత్తలు ప్రణాళికాబద్ధ పరిశీలనలు గావిస్తున్నారు.

నిరక్షరాస్యత నిర్మూలనకు భారతదేశంలో కొనసాగుతున్న బృహత్తర కార్యక్రమాన్ని శీఘ్రపరచటానికి టెలివిజన్ ఎంతవరకు ఉపయోగపడుతుందో పరిశీలించే నిమిత్తం ఫోర్డుధర్మసంస్థ గ్రాంటుక్రింద 1959లోనలుగురు విద్యావేత్తలు ఇండియాసందర్శించారు ఇండియాలో లభించాలి వినియోగానికు ఏడు ప్రధాన భాషలలో చదవనూ వ్రాయనూ నేర్పటానికి టెలివిజన్ ద్వారా విద్యాబోధనకు తల ఒకటికి 47 నయాపైసలు ఖర్చు కంటె మించి కాదని వారు అంచనా వేశారు

ఆసియా, ఆఫ్రికా, ఐరోపా, అమెరికా ఖండాలలోని విద్యావేత్తలు తమ తమ విద్యాసమస్యల పరిష్కారానికి టెలివిజన్ వినియోగాన్ని గురించి పరిశీలనముగావిస్తున్నారు.

అమెరికాలో 1958-59 విద్యాసంవత్సరంలో 569 పబ్లిక్ స్కూళ్లలోనూ, 117 కళాశాలలు, యూనివర్సిటీలలోనూ 5,00,000 మంది పిల్లలకు 1,00,000 మంది కాలేజీ విద్యార్థులోర్సులలో టెలివిజన్ ద్వారా బోధనా కార్యక్రమాలను నిర్వహించటం జరిగింది.

టెలివిజన్ ద్వారా విద్యాబోధనా ప్రయోగాలలో ప్రారంభదశలో కొన్ని పాంతిక ఇబ్బందులు కలిగినా ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నవి. మామూలు క్లాసు రూము బోధనకంటె టెలివిజన్ బోధన ద్వారా హెచ్చు మంది విద్యార్థులకు సమర్థులయిన అధ్యాపకులచేత చదువు చెప్పించవచ్చునని ఋజువయింది.

వాషింగ్టన్ నగరానికి 90 మైళ్ళ దూరాన పశ్చిమ మేరీల్యాండులో వాషింగ్టన్ కౌంటీ క్లోజ్డు సర్క్యూట్ పథకంలో ఇటువంటి ఒక కార్యక్రమాన్ని అమలు జరిపారు. ఈ పథకాన్ని రేడియో ఎలక్ట్రానిక్స్ టెలివిజన్ మాన్యుఫాక్చరర్ల అసోసియేషన్ ఫోర్డు ధర్మసంస్థ కాలూకు విద్యాభివృద్ధి నిధి కలిసి నిర్వహించినవి.

టెలివిజన్ ద్వారా విద్యాబోధనా కార్యక్రమాన్ని రూపొందించుకోడానికి యేర్పాటయిన ఆయిదేళ్ళ పరిశీలనా కార్యక్రమము ఇది. విద్యార్థులు తమ క్లాసురూములలో కూర్చొని టెలివిజన్ చూస్తుంటారు. అయిదు టెలివిజన్ స్టూడియోలు వేరు వేరు ఫ్రీక్వెన్సీల మీద ఒకేసారి కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుంటవి. ప్రసార కేంద్రాలలో ఫిలిస్ట్రిప్పులు, స్లైడ్లు ఉపయోగిస్తుంటారు. ఇవి టెలివిజన్ కేంద్రాల వారిచే చేతితో తయారు చేయబడిన సాధనాలు.

ఈ వాషింగ్టన్ కౌంటీ స్కూలుకు రోజూ నగటున 25 కార్యక్రమాలను టెలికాస్టు చేస్తారు. ప్రతి అంశములోనూ కొంతభాగం యీ టెలివిజన్ ద్వారానే బోధిస్తారు. కొన్ని తరగతులకు రోజూ గంట గంటన్నర పాటు టెలివిజన్ ద్వారా బోధన ఉంటుంది. బాగా చురుకయిన విద్యార్థులు కాలేజీ గణితం, వెనకబడిన విద్యార్థులకు పాతపాఠాలు టెలివిజన్‌లో ప్రత్యేకముగా బోధిస్తారు. ఈ టెలివిజను ప్రసారాలలో కొన్ని టేప్ రికార్డు చేసినవి. కొన్ని అప్పటికప్పుడే టెలికాస్టు చేసేవి ఉంటవి.

పాత విద్యాబోధనా పద్ధతికంటే టెలివిజన్ విద్యాబోధనలో ఈ క్రింది అదనపు సదుపాయాలుఉన్నవనివిద్యావేత్తలు చెబుతున్నారు.

1. కొద్ది మంది అధ్యాపకులతో హెచ్చుమంది విద్యార్థులకు బోధించవచ్చును.

2. వెనుకబడిన విద్యార్థులకు బోధించడానికి అధ్యాపకులకు వ్యవధి ఉంటుంది.

3. టెలివిజన్‌లో బోధించే విద్యార్థులకు బోధనాంశాలలో ముందుగా తయారుకావటానికి తగినంత వ్యవధి ఉంటుంది కాబట్టి విద్యాబోధ ఉన్నత స్థాయిలో ఉంటుంది.

4. కళలు, సంగీతంవంటి ప్రత్యేక రంగాలలో బోధించటానికి సమర్థులయిన ఉపాధ్యాయులు లభిస్తారు.

5. పెద్దపెద్ద పాఠశాలల విద్యార్థులకు లభించేబోధనాపాఠ్యాలలో చిన్న చిన్న స్కూళ్ళ విద్యార్థులకు కూడా లభిస్తవి.

6. టెలివిజన్‌లో చెప్పిన విషయాలపై క్లాసులో చర్చ జరుగుతుంది. కాబట్టి ఎప్పుడయినా టెలివిజన్ బోధన అసమగ్రంగా ఉన్నా పొరపాట్లుదొర్లినా సవరించుకోవచ్చును.

ఒక టెలివిజన్ సర్క్యూట్ వయోజనులకు కూడా పరిమితముగా పనికి వస్తుంది. ఉదాహరణకు వాషింగ్టన్ కౌంటీ ప్రాజెక్టు సర్క్యూట్ ఆ దాపులో కళాయోజన విద్యాక్రమాలు నిర్వహిస్తున్న హాగర్స్‌టౌన్ ఆర్టు మ్యూజియము, లైబ్రరీ, కమ్యూనిటీ కేంద్రాలకు కూడా ఉపయోగపడుతుంది.

నగరంలో అసభ్యకరమైన సినిమాపోస్టర్లు

కనబడకుండా చేయాలని శ్రీ రామకిషన్‌ధూత్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 9

నగరంలో అసభ్యకరమయిన సినిమాపోస్టర్లు కనబడకుండా చేయుటకు పౌరులు ప్రయత్నించాలని సర్వోదయ సంఘ ముఖ్య నాయకులు, శివలింగపల్లి గ్రామసేవాకేంద్ర మేనేజింగు ట్రస్టీ శ్రీ రామకిషన్ ధూత్ నిన్న స్థానిక పత్రికలకు ఒక విజ్ఞప్తి చేశారు.

భారతీయ కుటుంబ జీవితాలకు, సంస్కృతికి అప్రతిష్ఠతెచ్చే అసభ్యకరమయిన సినిమా పోస్టర్లను ప్రచారనిమిత్తం వాడరాదన్న సూత్రాన్ని ఇండియన్ మోషన్ పిక్చర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంగీకరించారని యిలాంటి పోస్టర్లనుఫిలిం డిస్ట్రిబ్యూటర్‌లు ప్రచారనిమిత్తం కోరరాదని అసోసియేషను అధ్యక్షులు సూచించారని శ్రీ ధూత్ తమవిజ్ఞప్తిలోపేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పనిచేయ తలచినవారు హార్డికర్ బాగులోని "సర్వోదయ" వద్ద తమనుగాని లేక హిమాయత్‌నగర్ లోని డా॥ మోటూరి కమలాదేవినిగాని, కోఠిలోఉన్న పొట్టి శ్రీరాములు హోమియో ఆసుపత్రి కళాశాలవద్దనయినా వివరాలనుపొందవచ్చునని శ్రీ ధూత్ తెలియ జేస్తూ ఆచార్య వినోబాభావే యీ వ్యవహారములో తెలిపిన అభిప్రాయాలను సూచనలను విపులీకరించారు.

గుంతకల్లులో విద్యుచ్ఛక్తి కార్మికుల వార్షికోత్సవం

గుంతకల్లు, ఏప్రిల్ 9

రాయలసీమ ప్రాంతీయశాఖ అనంతపురము జిల్లా గుంతకల్లు పట్టణములో విద్యుచ్ఛక్తి కార్మికుల ద్వితీయ వార్షికోత్సవ మహాసభ రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులు శ్రీ బి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన మార్చి నెల 25, 26 తారీకులలో గుంతకల్లులో జరిగినది. మహాసభ కార్యదర్శి శ్రీ పి ఎస్. నాగేశ్వరరావుగారు ప్రవేశపెట్టిన కార్యదర్శి రిపోర్టును జమా, ఖర్చులను చర్చించిన అనంతరము ఏకగ్రీవముగా ఆమోదించడమైనది.

నూతన కార్యవర్గాన్ని ఈ దిగువ కనబరచిన వారితో ఎన్నుకోడమైనది. అధ్యక్షులు శ్రీ పి ఎస్. నాగేశ్వరరావు (కర్నూలు). ఉపాధ్యక్షులు: శ్రీ బి. వీరరాఘవరెడ్డి (చిత్తూర్), కార్యదర్శి: శ్రీ ఎ. వెంకటేశం బి ఎస్‌సి. (గుంతకల్లు), సహాయకార్యదర్శి: శ్రీ కె. ఆర్. వీరన్న (గుంతకల్లు), కోశాధికారి: శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు, కార్యవర్గ సభ్యులుగా ఇంకా 11 మంది సభ్యులను ఎన్నుకొన్నారు. ఇంకా యిద్దరిని కో ఆప్టుచేసుకోడానికి కార్యవర్గానికి అధికార మీయడమైనది. ఆంధ్ర ప్రావిన్షియల్ ఎలెక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరరావుగారు యూనియన్‌కుచేసిన సేవను గుర్తించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని గుర్తించి సమావేశములో ఆయనకు రూ. 116 కానుకగా సమర్పించి సన్మానించడమైనది. రాయలసీమ ప్రాంతీయ శాఖకు యూనియన్ ఆఫీసుకు స్థలము కొని ఆఫీసు బిల్డింగును గుంతకల్లులో కట్టుటకు నూతన కార్యవర్గానికి అధికారమీయడమైనది యూనియన్ జమలను ఆంధ్రా బ్యాంకు గుంతకల్లునందుంచుటకు బ్యాంకులో లావాదేవీలు జరుపుటకు అధికారి, కార్యదర్శి సంయుక్త సంతకాలతో జరపాలని తీర్మానించడమైనది. ఆంధ్ర ప్రావిన్షియల్ ఎలెక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ సప్తమ మహాసభలో ఆమోదించిన తీర్మానాలను ఈ సభ ఏకగ్రీవంగా ఆమోదించడమైనది. ఇంకా తదితర తీర్మానాలు ఆమోదించడమైనది.

బిహార్‌లో గంధకపు ఉత్పత్తి ప్లాంటు

నార్వే సంస్థ సహాయంతో ఏర్పాటు

జంషెడ్పూర్, ఏప్రిల్ 9

భారతదేశంలో మొట్ట మొదటి గంధకపు ఉత్పత్తి ప్లాంటు బిహార్‌లో ఏర్పాటు కాగలదని తెలుస్తున్నది. ఈ ప్లాంటు ప్రభుత్వ రంగంలోనే ఒక నార్వేసంస్థ సహాయంతో స్థాపించబడుతుందట. పైరైట్ ఖనిజం అధికంగా లభించే సహాబాద్ జిల్లాలో యీ ప్లాంటు స్థాపన జరుగుతుందని రాష్ట్ర అధికారి ఒకరు అన్నారు.

తెలంగాణ బీడీ కార్మికులకై వేతన కమిటి నిర్ణయాలను అమలు జరిపించాలి!

కరీంనగర్ జిల్లా బీడీ కార్మికుల సంఘ విజ్ఞప్తి

కోరుట్ల, ఏప్రిల్ 9

కరీంనగరం జిల్లా కోరుట్లలో తేది 5-4-61 నాడు బీడీ కార్మికుల సమావేశము సంఘ ఉపాధ్యక్షులు శ్రీ డి. మల్లేశం అధ్యక్షతన జరిగింది సమావేశములో ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ప్రభాకర్ కోశాధికారి శ్రీ కడకుట్ల గంగారాం కార్మికుల ప్రస్తుత కర్తవ్యాన్ని గూర్చి ఉద్బోధించినారు.

"బీడి పరిశ్రమలోని కార్మికుల కనీస వేతనాలు తేది: 2-8-61 నాటి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ గజెటులో ప్రకటించబడినవి. ఈ ప్రకటనలో మూడు రకాల బీడీలను పేర్కొనడం జరిగింది అయితే యిట్టి మూడు రకాల బీడీలు ఆంధ్ర ప్రాంతములో తయారవుతాయి. కాని తెలంగాణ అంతటా ఒకే రకమైన బీడీలు (సైజులో వ్యత్యాసాలు తప్ప) తయారవుతాయి. కాబట్టి ప్రస్తుతము కార్మికుల కూలీ రేటు పెంచకుండా యజమానులు తప్పుకొనుటకు అవకాశము కలిగింది.

ఇక్కడి యజమానులు గజెట్‌లో ప్రకటించిన సాదా బీడీ రేటును పరిత్యజిస్తామని అంటున్నారు. కాని కొన్ని చోట్ల యిప్పటికే 1000 బీడీలకు కూలి, రు. 1-8-0, రు. 1-4-0 (ప్రస్తుతము సాదా బీడీకి ప్రకటించిన కూలీ రేటు కూడా యింతే) యిస్తున్నారు. అంతే కాదు యిక్కడ సాదాబీడీలు అసలే తయారు కావు. అయినా యజమానులు కార్మికులను యింకా దుర్భరావస్థలో నేయుంచి తమ విపరీతమైన లాభాలలో ఎంత మాత్రము తగ్గింపు రాకుండా ఈ ఎత్తు వేస్తున్నారు. ఇది చాలా అన్యాయం ఈ పరిశ్రమలోని కార్మికులు ప్రస్తుతము పొందుచున్న కూలీలో అతి దారుణమైన స్థితిలో కాలము గడుపవలసి వస్తుంది కనుక కమిటి నిర్ణయాలు వచ్చిన తరువాత తమ జీవితాలు కొంత వరకైనా మెరుగు కాగలవని అత్యంతాశతో యుండిరి కాని యజమానుల మరియు ప్రభుత్వపు ఈ చర్యలు కార్మికులను చాలా గందరగోళములో ముంచినవి. కనుక ఈ సమావేశము, తమ తీవ్రమైన ఆందోళనను వ్యక్తపరుస్తూంది

కార్మిక మంత్రిగారు తేది: 10-8-61 నాడు శాసన మండలిలో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ కొల్లా వెంకయ్య ప్రశ్నకు జవాబుగా జీవనవ్యయం పెరుగుదల దృష్ట్యా కూలీ రేటు నిర్ణయించాలని వేతన సంఘం సూచించిందని మరియు ఆంధ్ర తెలంగాణాలలో వేరు వేరు కూలీ రేట్లుండాలని కూడా సూచించినట్లు ప్రకటించినారు కాని గజెట్‌లో ఆంధ్ర-తెలంగాణా, రెండు ప్రాంతాలకు సమిటి సూచించిన ప్రకారం వేరు వేరుగా కూలీ రేట్లు ప్రకటించలేదులు మొత్తం ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ ఒకే రేటును ప్రకటించినారు. ఇదిచాలా శోచనీయము. కాబట్టి కార్మికులయెడ ప్రభుత్వపు ఈ వైఖరి యెంత మాత్రము సరియైనది కాదని ఈ సమావేశము అభిప్రాయపడుచున్నది

కావున ప్రభుత్వము యిట్టి పొరపాటు వైఖరిని గమనించి వెంటనే తెలంగాణాకై నిర్ణయించిన కూలీ రేటును ప్రకటించి తేది: 2-8-61 నుండి అమలు జరిపించాలని ఈ సమావేశములో విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానము చేయబడినది.

కటాంగాలో రైల్వే స్థావరంలో కటాంగా సైనికుల అరెస్టు

భద్రతా సంఘ తీర్మానం అమలు జరిగిన ప్రథమ సంఘటన: స్థావరం తమ అధీనంలో ఉన్నట్లు కటాంగా ప్రకటన

లియోపాల్డు విల్లి, ఏప్రిల్ 9

ఉత్తర కటాంగాలో మొన్న ఎలూబా విప్లవ దళాలతో తలపడి అంతర్యుద్ధానికి సిద్ధపడుతున్న కటాంగా దళాల్ని నిరాయుధం చేసి సమితి ఇథియోపియా సేనలు వారిని ఖైదీలుగా పట్టుకున్నాయని నిన్న సమితి ప్రకటించింది.

కాంగోలో అంతర్యుద్ధాన్ని నిరోధించేందుకు అవసరమైతే సమితి సేనలు బలప్రయోగమైనా చేయవచ్చునని భద్రతా సంఘం కాపించిన తీర్మానం అమలు పరచబడిన మొదటి సంఘటన ఇదే.

లుముంబా అనుకూల ఎలూబా సేనలనుండి కళాలోఅను కీలకరైల్వే స్థావరాన్ని కటాంగా సేనలు సునాయాసంగా స్వాధీన పరుచుకున్నట్లు నిన్న కటాంగా ప్రభుత్వం ఎలిజబెత్‌విల్‌నుండి ప్రకటించింది. అయితే సమితి అధికారి మాత్రం తగినంతమంది సమితి సైనికులు కళాలో రైల్వే స్టేషన్‌ను స్వాధీన పరుచుకొని కటాంగా దళాల్ని నిరాయుధం చేసినట్లు ప్రకటించాడు.

రష్యాలో క్షయవ్యాధి నివారణ కృషి

మాస్కో, ఏప్రిల్ 9

ఈ సంవత్సరం సోవియట్ దేశంలో సుమారు 5 కోట్లమంది క్షయవ్యాధి వున్నదేమో అని పరీక్షించబడతారు; ఒక కోటిమంది పిల్లలకు క్షయవ్యాధి నిరోధకఇంజక్షన్‌లు యివ్వబడతాయి. సోవియట్ ఆరోగ్య మంత్రి సెర్గీకు రషోవ్ "మాస్కోవ్‌స్కయా ప్రావ్దా"లో ఒక వ్యాసం వ్రాస్తూ యీ వివరాలు తెలియజేశారు.

సోవియట్ వైద్య రంగం క్షయవ్యాధిపై అన్నివిధాలా దాడి సాగిస్తున్నది. ఇక మీదట ప్రతి సోవియటు పౌరునికీ కనీసం రెండేళ్ల కొకసారి ప్రత్యేక పరీక్ష జరుగుతుంది.

రాబోవు కొద్ది సంవత్సరాలలో దేశంలో కంతవర్షి, తులరేమియా, పోలియో, ట్రకోమా వ్యాధులను తుడిచిపెట్టడానికి సోవియట్ వైద్య రంగం ప్రయత్నిస్తూంది ఈ నాడు సోవియట్ డాక్టర్లు పోలియోవ్యాధి చికిత్సకు ఒక మంచి ఔషధం కనిపెట్టారు. 1960లో యీ వ్యాధిసోకిన వారి సంఖ్య 1959లో కంటే సగానికి తగ్గింది గత ఏడాది యీ వేక్సిను 7 కోట్లమందికి యివ్వబడింది. దీని ఫలితాలను బట్టిచూస్తే యీ వ్యాధి సోవియటు దేశములో తుడిచిపెట్టబడుతుందని చెప్పవచ్చును

కేన్సర్ పరిశోధనకయి మాస్కో లెనిన్ గ్రాడ్‌లలో పెద్ద సంస్థలు నిర్మించబడుతున్నాయి. కేన్సర్ చికిత్సకయి అవసరమైన రేడియో లాజికల్ పరికరాలను ఎక్కువగా తయారు చేస్తాయి సోవియటు పరిశ్రమలు.

బ్రిటిష్ నౌక 'దారా' దగ్ధం

697 మంది ప్రయాణికుల లోను 440 మందికి రక్షణ

బాస్రా, ఏప్రిల్ 9

బ్రిటన్ వాణిజ్య నౌక "దారా" ఇక్కడకు 800 మైళ్ళ దూరములో కాలిపోతున్నదని బ్రిటిష్ నౌక "ఎంపైర్ గిల్లిమోట్" నేడు రేడియో ద్వారా తెలియజేసింది

"దారా"లో నున్న 697 మంది ప్రయాణికులలోను 440 మందిని ఇతర నౌకలు రక్షించాయని ఇప్పుడే అందినవార్తలు తెలియజేస్తున్నాయి. ఈ తగలబడి పోతున్న "దారా" ప్రక్కనే "ఎంపైర్ గిల్లిమోట్" నిలిచి వుంది.

వైఖరి యెంత మాత్రము సరియైనది కాదని ఈ సమావేశము అభిప్రాయపడుచున్నది

కావున ప్రభుత్వము యిట్టి పొరపాటు వైఖరిని గమనించి వెంటనే తెలంగాణాకై నిర్ణయించిన కూలీ రేటును ప్రకటించి తేది: 2-8-61 నుండి అమలు జరిపించాలని ఈ సమావేశములో విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానము చేయబడినది.

అమెరికాలో టాగోర్ నాటకం "చంద్రలేఖ" ప్రదర్శనం

షికాగో, ఏప్రిల్ 9

ఇక్కడ షికాగో విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రదర్శించిన రవీంద్రనాథటాగోర్ నాటకం "చంద్రలేఖ" ను చూసి ప్రేక్షకులు ముగ్ధులైనారు ఇక్కడ ఈ నాటకాన్ని మూడుసార్లు ప్రదర్శించారు.

ఇక్కడ ఇంటర్నేషనల్ థియేటర్ (ఈ యూనివర్సిటీ విద్యార్థుల వసతి గృహము) అసెంబ్లీహాలులో వేసిన ఈ నాటకాన్ని 500 మంది చూచారు.

టాగోర్ మరొక నృత్య నాటిక "లాండ్ ఆఫ్ కార్డ్సు" మే 7న ఇక్కడనే షికాగోలోని ఇండియన్ అసోసియేషన్ సభ్యులచే ప్రదర్శించబడుతుంది.

అమెరికా వ్యాప్తంగా జరిగే టాగోర్ శతజయంతి ఉత్సవాల సందర్భముగా ఈనాటకాలు ప్రదర్శిత మవుతున్నవి.

ఆసియా సంస్కృతిపట్ల ఆసక్తిగల అమెరికన్ విద్యార్థులే ఈ నాటకంలో నటిస్తున్నారు. దీనికి దర్శకత్వం వహిస్తున్న డేవిడ్ ఐంజల్ హార్వర్డు యూనివర్సిటీ పట్టభద్రుడు. ఇప్పుడు బయో-సైకాలజీలో డాక్టరేటుకు చదువుతున్నారీయన. ప్రాచ్యనాటక రంగంలో ఆయనకుగల ఆసక్తి కారణముగా ఈ నాటకానికి దర్శకత్వము వహించవలసిందిగా ఆయన్ను కోరటం జరిగింది.

అక్కడ్లే ఒక ఫిలిప్పిన్ నాటకాన్ని కూడా ప్రదర్శించారు. ఆసియా నాటకాల ప్రదర్శనానికి సరికొత్త ప్రయోగమన్నారు ఐంజల్. ఈ ప్రయోగం ద్వారా ఆసియా, ఆఫ్రికా నాటకాలను తెప్పించి అనువాదం చేయించి ప్రదర్శించటానికి అవకాశం లభించవచ్చుననే ఆశాభావాన్ని వెల్లడించారాయన.

"చంద్రలేఖ" ప్రదర్శనంలో దుస్తులు, తదితర సాంకేతిక విషయాలపై ఐంజల్‌కి శ్రీమతి సిప్రా ఛటర్జీ (ఆమె భర్త సుభాష్, ఆమె షికాగో యూనివర్సిటీ గ్యాడ్యుయేట్ విద్యార్థిని) గణపతి సేన్‌గుప్త, దిలీప్ అనే భారతీయ విద్యార్థులు సహకరించారు. దిలీప్, సేన్‌గుప్త కలకత్తా ఇంజనీర్లు. ఇక్కడ గారీ (ఇండియానా) లోయు.ఎస్. స్టీల్ కార్పొరేషనులో సాంకేతికశిక్షణపొందుతున్నారు వీరు.

శ్రీమతి ఛటర్జీ మే 7న ఇక్కడ ప్రదర్శింపబడే టాగోర్ నాటకం "దీ లాండ్ ఆఫ్ కార్డ్సు" కి దర్శకత్వము వహిస్తుంది. ఈ నృత్య నాటకములో స్థానిక ఇండియన్ అసోసియేషను సభ్యులు, అమెరికనులు నటిస్తారు.

సేన్‌గుప్త, దిలీప్ ఐంజల్ నిర్మించిన "చంద్రలేఖ" ను ప్రశంసించారు. టాగోర్ నాటకాలపట్ల అమెరికనుల ఆసక్తిని శ్లాఘించారు.

సినిమాల ద్వారా మేము అమెరికాను గురించి తెలుసుకొన్నది సమగ్రమయినది కాదనీ, ఈదేశంలో స్నేహసద్భావాలను ముగ్ధులయినామనీ స్వదేశానికి 10 వేల మైళ్ళ దూరంలో ఉన్నామనూరు ఇక్కడ మా ఇంటిలో ఉన్నట్టే ఉన్నదనీ వారు చెప్పారు.

"చంద్రలేఖ" ప్రదర్శనాన్ని ప్రేక్షకులు పలుసార్లుకూడా ప్రశంసించారని ఐంజల్ చెప్పారు.

అమెరికన్ నాటకరంగంతో బాగా పరిచయమున్న వారు "చంద్రలేఖ" నాటక ప్రదర్శన పద్ధతులు, అనేక అమెరికా నాటకాలకంటే కూడా మరుగనిపించినవనీ, నాటకపద్ధతులతో పరిచయం లేనివారు ఈనాటకములో సౌందర్యానికి ముగ్ధులైనారనీ ఆనందపడ్డారు. రాసుచేసిన "చంద్రలేఖ" ఆంగ్లానువాదం ఎట్లున్నప్పటికీ ఇందులో టాగోర్ తత్వం, పాత్ర పోషణ అద్భుతముగా ఉన్నది అన్నారు ఐంజల్.

జాగీర్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయము మరో రెండు మాసాలకు పొడిగింపు

హైదరాబాదు, ఏప్రిల్ 9

జాగీర్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయమును, దాని సిబ్బందిని జనరల్ అడ్మినిస్ట్రేషన్ క్రిందికి మెంటుపై సమర్పించిన నివేదికపై అంతిమంగా ఉత్తర్వులు చేయువరకు అలా ఉత్తర్వులు జారీ కాని పక్షములో 2 మాసాల వరకు అనగా ఏప్రిల్ 1, 1961 నుండి మే 31, 1961 వరకు కొనసాగించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతించింది

వలసవిధానం, విచక్షణ భావాలు

అమెరికా ఎప్పుడూ వ్యతిరేకమేనని శ్రీమతి లక్ష్మీమీనన్

సాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 9

అమెరికన్ విదేశాంగ విధానం "వలస విధానానికీ, జాతి విచక్షణ భావాలకూ వ్యతిరేక సమాజంగా" దాని చారిత్రిక పాత్రకు ప్రతిబింబంగా ఉంటున్నదని భారత విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ ఇక్కడ అన్నారు.

గత బుధవారం యిక్కడ జరిగిన కాలిఫోర్నియా నాయకుల విందు సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ అంగోలా తీర్మానం, వలస విధానం, జాతివిచక్షణకు వ్యతిరేకంగాఅమెరికా సమితిలో నిర్వహిస్తున్న పాత్రను ఉదాహరణగా పేర్కొన్నారు.

"అంగోలా తీర్మానం విషయంలో అమెరికా పురోగామి దేశాలకు మద్దతుగా ఉండటం మాకెంతో ఆనందంగా ఉన్నది."

"వలస విధానానికి వ్యతిరేకంగా పోరాటం జరిపేందుకు తగిన కారణం అమెరికాలో కానవస్తుంది. అది మీ చరిత్ర మీపిల్లవం మూలముగా విశదమవుతూనే ఉన్నది. వాటిని మీరు మొదటినుంచి ఎదిరిస్తూనే వచ్చారు." అదే విధంగా జాతి విచక్షణనునిర్మూలించటానికిమీరొక అంతర్యుద్ధాన్ని కూడా ఎదుర్కొన్నారు మీదేశంలో ఆ విచక్షణను రూపుమాపేటందుకు మహోద్యమాన్ని మీరు ఇప్పటికీ సాగిస్తున్నారు.

"మీ సమాజం ఎప్పుడూ వలస విధానానికీ, విచక్షణ భావాలకూ వ్యతిరేకిస్తూనే వచ్చింది. ఇప్పుడు మీ విదేశాంగ విధానంలో, సమితిలో మీ కార్యకలాపాలలో ఈయథార్థం ప్రతిబింబిస్తున్నది" అన్నారామె.

ఉత్తర కాలిఫోర్నియా వర్సిటీ ఫ్రెన్స్ కౌన్సిల్ ఆసియా ఫౌండేషన్, సాన్‌ఫ్రాన్సిస్కో, వాసార్ కాలేజీల వార్షిక సంఘమూ సమష్టిగా ఏర్పాటు చేసిన విందులో శ్రీమతి మీనన్ ఈ వ్యాఖ్యానాలు చేశారు.

ఎన్నికలలో విజయానికి కార్యకర్తలలో ఐక్యత

విజయవాడలో మంత్రి శ్రీ చంద్రమౌళి ఉద్బోధ

విజయవాడ, ఏప్రిల్ 9

ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి రేపు తేదీన స్థానిక పట్టణకాంగ్రెసుకార్యాలయం సందర్శించారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మరుపిళ్ళ చిట్టి, కార్యదర్శి శ్రీ ముమ్మనేని వెంకట రామయ్య మంత్రికి పుష్పగుచ్ఛాలు వేశారు.

శ్రీ మరుపిళ్ళ చిట్టి స్వాగతం చెపుతూ శ్రీ కల్లూరి చంద్రమౌళి కాంగ్రెసు సంస్థకు చేసిన సేవలను ప్రశంసించారు

శ్రీ చంద్రమౌళి ప్రసంగిస్తూ కాంగ్రెసు మహాసంస్థ సమస్యలు లాంటి దన్నారు. కార్యకర్తలు ఐక్యతగా పనిచేసి వచ్చే ఎన్నికలలో విజయం సాధించాలన్నారు

శ్రీ సిరిపురపు కోటేశ్వరరావు గారు అభినందనలు తెలిపారు.

రోటరీ క్లబ్ ఎన్నికలు

స్థానిక రోటరీక్లబ్ అధ్యక్షులుగా శ్రీ పింతా సర్వారావు ఎన్నికయినారు ఉపాధ్యక్షులుగా డాక్టరు కల్లూరి శ్రీ రామమూర్తి, పాండురంగ గోపాలరావు షాన్ బాగ్, కార్యదర్శిగా శ్రీ కెదులురి వైద్యనాథ కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శిగా శ్రీ ముట్టి రామకృష్ణరావు, సార్జంటు-అట్ ఆర్మ్స్‌గా శ్రీ కిలారి గోపాలరావు, డైరెక్టర్లుగా శ్రీయుతులు మండపాక సత్యనారాయణ, కె. సూర్యనారాయణ రావు ఐ. ఆర్. మల్లయ్య, డాక్టరు ఎం. ఎస్. రామన్నగార్లు ఎన్నికయినారు.

బెల్లంకొండ రామదాసుకు సన్మానం

ప్రఖ్యాత నాటక రచయిత శ్రీ బెల్లంకొండ రామదాసుగారికి నిన్న సాయంత్రం శ్రీజమ్మలమడక నాగభరణాము శర్మగారి అధ్యక్షతన సన్మానం జరిగింది. శ్రీయుతులు కేతవరపు రామకోటిశాస్త్రి, శ్రీ పి. చక్రవర్తిగార్లు ప్రసంగించారు

శ్రీ కె. మురళీకృష్ణ సన్మానితులకు నూతన వస్త్రాలు కొంత సొమ్ము బహూకరించారు.

శ్రీ ప్రభు శ్రీరామమూర్తి అభినందనలు చేశారు.

నాగపూర్‌లో సభలు ఊరేగింపులపై నిషేధం

నాగపూర్, ఏప్రిల్ 9

ఊరేగింపులు ప్రదర్శనలు ఆయుధాలు ధరించి తిరగడంపై విధించబడిన నిషేధాజ్ఞను నాగపూర్ జిల్లా మెజిస్ట్రేటు ఈనెల 12 వరకు పొడిగించారు.

టెన్నిస్

లక్నోలో జరిగిన మూర్తుమండల డేవిస్‌కప్ అర్హతాంతిమ పోటీలో భారత్ థాయిలాండ్‌ను 5-0 మ్యాచిలతో సునాయాసముగా ఓడించింది. అందు శ్రీ జె. ముఖర్జీ (భారత్), శ్రీ ఎస్. కర్లాస్ (థాయిలాండ్ నెం. 1) ను 6-4; 6-8; 6 4 సెట్లతోనూ, శ్రీఆర్. కృష్ణన్ (భారత్) శ్రీ చరుచందా (థాయ్‌లాండ్)ను 6-0; 6-3; 6-1: సెట్లతోనూ ఓడించారు డబుల్స్ పోటీలో శ్రీయుతులు ఆర్. కృష్ణన్, ప్రేమజిత్‌లాల్ లు శ్రీయుతులు కర్లాస్, చరుచందాలను 6-0: 6-2, 6-1 గేములతో సునాయాసముగా ఓడించారు. భారతీయులు మొదటి సెట్టును 14 నిముషాలలో తీసుకొన్నారు. భారతీయులకు గట్టిపోటీని యివ్వలేక పోయిందనే చెప్పాలి. మిగిలిన రెండు సింగల్స్ పోటీలో శ్రీ జె ముఖర్జీ, శ్రీ చరుచందాను 6-1; 8-7; 6-1; 7-5 సెట్లతోనూ, శ్రీ ప్రేమ్‌జిత్‌లాల్, శ్రీ కర్లాస్‌ను 6-4; 7-5; 6-2 సెట్లతోనూ ఓడించారు. భారత్ జట్టు డేవిస్ కప్ మండలి అంతిమ పోటీలో, జపాన్ మరియు ఫిలిప్పిన్స్ విజేతలతో ఆడవలసి వుంటుంది.

హాకీ

అఖిలభారత స్త్రీల హాకీ ఫెడరేషన్ అధ్యక్షురాలు బేగం ఏరసుల్, తన పదవికి రాజీనామాను సమర్పించారు. క్రీడా సంస్థలలో పార్టీలు ఏర్పడుటయూ, తాను ఒక పార్టీని బలపరచడము ఇష్టములేదనియూ తెలియజేశారు. ఫెడరేషన్ పాతనిబంధన 34, క్రొత్త నిబంధన 31 ప్రకారము సభ్యురాండ్లపై చర్య తీసుకొనే అధికారము తనకు కలదనియూ తెలియజేశారు.

బొంబాయిలో జరుగుచున్న బంగారు కప్ హాకీపోటీలలో బొంబాయి సెంట్రల్ రైల్వేజట్టు, మైసూర్ ఎలెవెన్‌ను 4-0 గోలులతో ఓడించి పాదాంతిమకు చేరుకున్నది. పాదాంతిమ పోటీలలో భారత హాకీ ఫెడరేషన్ ఎలెవెన్ జట్టు పంజాబ్



MEI OIL IMMERSED

AUTO TRANSFORMER STARTERS

Type 'ATS' for Squirrel Cage Motors upto 100 H.P.

Sales & Service: I.A.E.C. (HYD) LIMITED

GUNFOUNDRY, HYDERABAD A. P.

Branch At 5-1-38, Rashtrapathi Road, Secunderabad

Associated Offices

Bombay, Madras, Calcutta, Bangalore, New Delhi.

[Saba.]

హైద్రాబాద్ పాలీటెక్నిక్

కుర్షీద్ జాహి బారాదరి

పాగంత్, హైద్రాబాద్ (ఆం. ప్ర.)

టెండర్ నోటీసు

అంబర్ పేట సమీపమున రామనాథ్‌పూర్ లోని హైద్రాబాద్ పాలిటెక్నిక్ శాయపు భవనమునకు విద్యుత్ ఏర్పాట్లుచేయు పనికి లైసెన్సుడ్ కంట్రాక్టర్ల మంది సీల్డు టెండర్లు 24-4-81 సా॥ 3-00 గం॥ వరకు దిగువ వారికి అందజేయవలెను. టెండర్ షెడ్యూల్ కాపీ మరియు కంట్రాక్టు నిబంధనలు అకౌంటెంట్ హైద్రాబాద్ పాలిటెక్నిక్ నుండి రు. 10-20 న. పై. చెల్లించి కార్యాలయపు వేళలలో పొందవచ్చును

(మహమ్మద్ అబ్దుల్ ఖయూంఖాన్)

ప్రిన్సిపాల్.

హైద్రాబాద్ పాలిటెక్నిక్.

వేడే చూడండి.

నవయుగపు వాంది యైన నాల్గవ సంయుక్త వారం

ప్లీడరువని వాకిష్టంలేదు. ఇంకేపని చెయ్యడమా అని పంచవత్సరాల నుండి ఆలోచించాను. చివరకు ప్లీడరుగానే స్థిరపడ్డాను. రామానందం ఎం. ఎ. ఎల్. ఎల్. బి. అంటే లా బిక్కా? మా బిక్కా? ఎందులో తెలిసినోళ్లంటే

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి

భార్యా భర్తలు

లో చూడండి.

దర్శకుడు: ప్రత్యగాత్మ. నిర్మాత: ఎ. వి. సుబ్బారావు. సంగీతం: రాజేశ్వరరావు.

తా॥ వాగేశ్వరరావు. రేలంగి, గుమ్మడి, పద్మనాభం, రమణారెడ్డి, కృష్ణకుమారి, గిరిజ, సంధ్య, సూర్యకాంతం, కుచలకుమారి

కమల్ హైద్రాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ శ్రీనివాస్ వరంగల్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా॥ వీరాచారి, ఆపాపరేశ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగా, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.

ఖుసంత్ హైద్రాబాద్ (కాచిగూడ బస్ స్టాప్ వద్ద) నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

అజంతా సికింద్రాబాద్ నేడు 2 ఆటలు: 6-15, 9-15.

బసంత్ టాకీస్ లో ఆటలసమయాల్లో ఉన్నతశ్రేణి గతులకు అడ్వాన్సుబుకింగ్.

(Bahar)

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

మంగళవారం, ఏప్రిల్ 11

49.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 7-00 తె-వా. 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా. 8-15 హిం-వా, 8-30 బాపూరావ్ తోషీ: ఖయాల్ దేశ్, 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 సుగమ్ సంగీత్, 1-15 బాపూరావ్ తోషీ ఖయాల్ దేస్కార్ 1.30 వార్యగోష్ఠి: నిలయవిద్వాంసులు. 1-50 తె-వా. 2-00 సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2 20 హైదరాబాద్ ఎ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 ఆంగ్లంలో, 7-30 విజయవాడ వలె, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-50 ప్రసంగము (ఉర్దూ), 8-00 శ్రోతలు కోరినపాటలు, 8-30 బాపూరావ్ తోషీ, 9-0 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం (తెలుగు) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి

50.66 మీ (5920 కిలోహెర్జ్)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 ఎ. కె. కమలమ్మాళ్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ 4990 కిలోహెర్జ్)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 శాస్త్రీయ సంగీతం, 8-0 హైద్రాబాద్ ఎ వలె, 8-45 రైల్వే సప్తాహం—(ప్రసంగం) తె వి. రావు (విజయవాడనుండి రిలే), 8-55 హైదరాబాద్ ఎ వలె. 9-15 ఎ. కె. కమలమ్మాళ్, 9-30 హైద్రాబాద్ ఎ వలె. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 ద్వారం భావనారాయణరావు, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదునుండి రిలే), 1-00 పేరంటం, 1-30 టి. చౌడయ్య వయొలిన్, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము, 7-45 లొమ్మిరిల్లు పాటలు, 8-00 ద్వారం భావనారాయణరావు 8-30 కల్పలతశ్రోతలకోరినపాటలు 8-45 రైల్వే సప్తాహము ప్రసంగము తె వి. రావు, 8-55 విరామ సంగీతం, 9-00 ఆం-వా, 9-15 పునశ్చరణ, 9-30 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం (హైదరాబాదు నుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ మంచిర్యాలలో నీటి ఎద్దడి

మంచిర్యాల, ఏప్రిల్ 9

శ్రీ ఎస్. ఎల్. శాంతంగారు మంచిర్యాల నీటి మునిసిపల్ చైర్మన్ పత్రికా స్వాతికి చేసినవిజ్ఞప్తిలో ఇలా తెలిపారు.

1948వ సం॥లోనే మంచిర్యాలలో నీళ్ళ పంపుల ఏర్పాటుకు సర్వేచేయించిన స్కీము ప్రభుత్వామోదము పొందినప్పటికీ యిప్పటివరకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా అది అమలుపర్చబడలేదు. ఇక్కడ ఎండకాలంలో బావుల్లో నీరెండిపోవుటవల్ల, ఒక మైలు దూరంలో మున్న నదినుండి బిందెమీద తెచ్చిన నీరునుకొనుక్కోవలసివస్తోంది ఇది పెద్ద వ్యాపార కేంద్రమగుటవల్ల చుట్టుప్రక్కల గ్రామప్రజలు, రోజూ వందలకొద్దీ వస్తూ బ్రాగుటకు నీరు దొరక్క చాలా బాధలు పడుతున్నారు ఇక్కడిప్రజలు నీరు కొనుక్కోలేక నతమతమవుతున్నారు. ఇప్పుడయినా, ఇట్టి నీటి యెద్దడిని ప్రభుత్వము గుర్తించి, ఆస్కీమును అమలుపర్చవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను

వరంగల్ చేనేత సహకార సంఘం

వెంటనే కార్యవర్గమునకు ఎన్నికలు జరిపించాలని

శ్రీ శంకరయ్య విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 9

హైద్రాబాదు ప్రాంతీయ చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. శంకరయ్య ఒక పత్రికా ప్రకటన ద్వారా యిలా విజ్ఞప్తి చేశారు:

"వరంగల్ చేనేత సహకార సంఘము మేనేజిమెంటులో వచ్చిన తగాదాలు, మరియు కొన్ని లోపముల కారణముగా ప్రభుత్వము వారు సంఘముయొక్క కార్యవర్గాన్ని రద్దు చేస్తూ, దాదాపు 8 సంవత్సరముల క్రితము సంఘముయొక్క వ్యవహారములను నిర్వహించుటకు ఒక స్పెషల్ ఆఫీసరును నియమించారు అంత వరకూ సంఘ కార్యనిర్వహణలో కొన్ని లోపములు జరిగినప్పటికిని సంఘ వ్యాపారము మాత్రం చాలా అభివృద్ధికరముగా జరుగుతూ, సభ్య పారిశ్రామికులకు తగినంత పని కల్పించబడినది కాని స్పెషల్ ఆఫీసరు నియామకము తర్వాత సంఘ కార్యకలాపములు పూర్తిగా కుంటుబడిపోయి సంఘం గత 8 సంవత్సరాలలో విపరీత నష్టమునకు గురికావలసి వచ్చింది. సంఘములో జరిగిన అవకతవకలకు బాధ్యులైన వారిపై తగు చర్యలు గైకొనుటకు బదులు కార్యవర్గమును రద్దుచేసే విధానము అవలంబించుటవల్ల అసలుసంఘమునకే భంగము కల్గుచున్నదన్న విషయము అనుభవములోనికి వచ్చినది. ఇప్పటికైనా, చేనేత వ్యవహారములో అనుభవము మరియు సంబంధము లేని అధికారుల చేతులలో సంఘ వ్యవస్థను పెట్టుటవల్ల వర్చేఅనర్థము ప్రభుత్వము గుర్తించుట అవసరము."

"ఇటీవల సంఘముయొక్క విభజన చేసే ఉద్దేశ్యముతో ప్రభుత్వము వారు ఆ సంఘ సర్వసాధారణ సమావేశమును పిలిపించివారు. కాని సభ్యులు మొదట సంఘము యొక్క మేనేజిమెంటు, వారికే ఎన్నుకొనబడిన ప్రతినిధులకు అప్పగించవలయునని తర్వాత విభజనకు సంబంధించిన విషయము ఆలోచించవలయునని కోరినట్లు తెలియుచున్నది. కావున, వెంటనే సంఘముయొక్క కార్యవర్గ ఎన్నికలు జరిపించి, ఎన్నికైన కార్యవర్గానికి సంఘ వ్యవస్థలు అప్పగించవలయునని కోరుచున్నాను. మరియు స్పెషల్ ఆఫీసరు హాయాములో సహకార సంఘముయొక్క కార్యకలాపములు ఎందుకు కుంటుబడిపోయినవో, మరియు ఎందుకు సంఘము నష్టమునకు గురికావలసివచ్చినదో, విచారణ జరిపించవలయునని కోరుచున్నాను."

సిద్దిపేట ల్యాండ్ మార్టిగేజి బ్యాంకు

సిద్దిపేట, ఏప్రిల్ 9

సిద్దిపేటలో 5 ఏప్రిల్ 1981 ల్యాండ్ మార్టిగేజిలోర్డు డైరెక్టర్లమీటింగు మార్టిగేజ్ బ్రాంచి ఆఫీసులో జరిగెను. శ్రీయుత బి. కె. వెంటయ్య డిప్యూటీ కలక్టర్ మరియు బ్యాంకు అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈసమావేశం కలిగింది. శ్రీ ఆబిద్ హుసేన్ రజ్వి డిప్యూటీ రిజిస్ట్రారు ల్యాండ్ మార్టిగేజ్ (తెలంగాణ ప్రాంతం) మరియు యితర బ్యాంకు ఉద్యోగులు పాల్గొనిరి. ఈ మీటింగ్ తర్వాత బ్యాంక్ అధ్యక్షులు రెండవ పంచవర్ష ప్రణాళికలో సిద్దిపేట శాఖకు 1,25,000 కేటాయించబడ్డవని మరియు 1,28,595 రూపాయలు పంచబడ్డవని ప్రెస్ రిపోర్టర్‌లతో అనిరి. 299 మెంబర్లలో 188 మెంబర్లకు మాత్రమే వర్తియోజనము కల్గింది శ్రీయుత బి. కె. వెంటయ్యగారు 250 0 బకాయ ఉన్నవని అన్నారు ఆడిట్ రిపోర్టు ప్రకారం 1958-59లో రూ. 548 లాభాలు నష్టములకు పంచబడ్డవి. జనరల్ బాడీ మీటింగ్‌కు ఎన్నికలనిమిత్తమై కార్యనిర్వహణ గురించి 7 మే నిర్ణయించ బడింది. బ్యాంక్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధ్యక్షులను ఎన్నుకొంటారు పురాతన చట్టంప్రకారం పూర్వము డిప్యూటీ కలెక్టర్ గారు "ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంక్"కు అధ్యక్షులుగా ఉండిరి.

చేనేత పరీక్షల హాల్ టికెట్లు

హైద్రాబాద్, ఏప్రిల్ 9

చేనేత లోవర్, హైయ్యర్ గ్రేడు పరీక్షలు ఏప్రిల్ 17, 18 తేదీలలో జరుగును. అభ్యర్థుల హాల్ టికెట్లు ఆయా కేంద్రాల ముఖ్య నూపరింటెండెంటులకు అందజేయనైనవని వాటిని పరీక్షా రంభమునకు 4 రోజులు ముందే పొందవచ్చునని యీ విషయంలో విడుదల చేయబడిన ఒక ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడింది.

న్యూయార్కులో టాగోర్ జయంతి

ఉత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు

న్యూయార్కు, ఏప్రిల్ 9

మహాకవి, తత్త్వవేత్త రవీంద్రనాథ్ టాగోర్ శతతమ జయంతి ఉత్సవాల సందర్భంగా ఇక్కడ ఏప్రిల్ నెలలో అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

ఆయన 1981 మే 6 వ తేదీని జన్మించారు దీనిని పురస్కరించుకొని కలకత్తాలో జరిగే జయంతి ఉత్సవం సమీపిస్తున్న కొలది ఆ నోబెల్ బహుమాన గ్రహీత, విశ్వకవి, సాధించిన లక్ష్యాల పట్ల అమెరికాలో అధికమవుతున్న శ్రద్ధాసక్తులు ఈ కార్యక్రమాలలో ప్రతిబింబిస్తున్నవి.

న్యూయార్కు నగరంలో ఏప్రిల్ లో జరిగే గొప్ప కార్యక్రమం ఏమిటంటే ఆసియా సొసైటీ ఆధ్వర్యాన కొలంబియా యూనివర్సిటీలో ఏర్పాటైన "టాగోర్ కు తోహార్లు." దీనిలో పాల్గొనే అమెరికన్ ప్రముఖుల్లో ప్రఖ్యాత కవి రాబర్టు ఫ్రాస్టు పాటర్డే రెవ్యూ ఎడిటర్ వార్నర్ కబిన్స్, పౌరవాయకుడు, బ్యాంకరు అయిన జాన్ డి. రాక్‌ఫెల్లర్ కూడా ఉన్నారు ఇక్కడి ఆసియా సొసైటీకి ఈ యన చాలా కాలముగా పోషకులుగా ఉంటూ ఎంతో శ్రద్ధ వహిస్తున్నారు.

కొలంబియా కార్యక్రమం ప్రారంభమయేవాటికి ముందు రోజున అంటే ఏప్రిల్ 18 వ తేదీని ఆసియా హౌస్‌లో "మహా మేధావి టాగోర్" అనే అంశంపై విద్వద్గోష్ఠి జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టాగోర్ ను గురించి ప్రసంగాలు, పద్య పఠనం, నృత్యాలు, సంగీత కచేరీలు ఉంటవి

ఆసియా హౌస్ లో ఈ మాసం టాగోర్ వ్రాతప్రతులు, చిత్రలేఖన ప్రదర్శన కూడా జరుగుతుంది.

టాగోర్ జయంతి సందర్భంగా న్యూయార్కులో జరిగే ఇతర కార్యక్రమాల్లో జాదవ్‌పూర్ యూనివర్సిటీలో ఉపమాన సాహిత్య శాఖాధికారి డాక్టరు బుద్ధదేవ్ బోస్ ప్రసంగం కూడా ఉంటుంది. న్యూయార్కు టాగోర్ సొసైటీ ఆధ్వర్యాన ఇండియా హౌసులో ఏప్రిల్, 18 వ తేదీని శ్రీ బోస టాగోర్ ను గురించి ప్రసంగిస్తారు. టాగోర్ కథనమనరించి నిర్మించబడిన చలన చిత్రం "కాబూలీ వాలా"ను కూడా ఆ సందర్భంలో ప్రదర్శిస్తారు.

డి. టాగోర్ రీడర్' అనే పేరుతో ఒక టాగోర్ రచనల సంపుటిని ఇక్కడి మాక్మిలన్ పబ్లిషింగ్ సంస్థ వారు ఏప్రిల్ 17 వ తేదీన ప్రచురిస్తారు. కాప్టన్ యూనివర్సిటీలో ప్రాచ్య శాఖాధ్యక్షులు, సాహిత్యాచార్యులు, టాగోర్ పై ప్రామాణికుడుగా పేర్గాంచిన ప్రొఫెసరు అమియ చక్రవర్తి ఈ పుస్తకాన్ని ఎడిట్ చేశారు.

ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలు కాక ఇక్కడ (బ్రాడ్వేలో కాకుండా వేరేగా) ఫిబ్రవరి 9 వ తేదీ నుంచి ప్రదర్శితమవుతున్న టాగోర్ నాటకం "కింగ్ ఆఫ్ ది డార్క్ చేంబర్" ఇంకా విజయవంతంగా నడుస్తున్నది. బహుముఖ ప్రజ్ఞాశాలి టాగోర్ శేషుసీ గరిమను న్యూయార్కు పౌరులకు ఈ రసాత్మక నాటకం చక్కని చూపుతున్నది.

గద్వాలలో పాత నాణెముల మారుబేరాలు

గద్వాల, ఏప్రిల్ 9

గద్వాలలో పాత నాణెములు రెండడాలు ఒక అణా అర్ధణా నాణెముల రెలామణి ప్రభుత్వం నిషేధించినది లగాయతు మారు బేరముల హడావుడి ముమ్మరంగా సాగుతున్నది.

రెండణాల నాణెము ఒక అణాకు అణా నాణెము అర్ధణాకూ అర్ధణా నాణెము ఒకవయాపైన వెలకు దిగజారినవి. బ్యాంకులో వీనినితీసుకోడం లేదు. పరిణామంగా వ్యాపారులూ తిరస్కరిస్తున్నారు. కాని అధికారిక రాజకీయ రంగాలలో వలుకుబడుగల కొందరు వ్యాపారులు పైనాణెములను ప్రజలనుండి సగంధరకు తీసుకుంటున్నారు. ఒక ఆగంతుక విక్రయం దారు మైకుపెట్టుకొని కాపాటంగా సగంధరకు కొంటానని ప్రచారంచేసుకొంటున్నాడు స్థానికంలోని కొందరు వ్యాపారులూ ఈ ఆగంతుక విక్రయందారూ ప్రజలనుండి కొన్ని వందల రూపాయల నాణెములు యిప్పటికే కొన్నారు. బ్యాంకులో కూడ తిరస్కృతములైన నాణెములను వీరు యెందుకొంకు కొంటున్నది యెవరికీ లోధపడక కాలికలగుచున్నారు. బ్యాంకువారు తీసుకోకపోవడంలోని అంతర్యం అంతుపట్టక అందరూ తలగోకు కొంటున్నారు. మార్కెటులో వస్తువుల ధరలు పాత నాణెముల పద్ధతిలో వుండడమూ, వయాపైసలు అమలు వుండడం యీ ద్వివిధ విధానంవలన పీదవారినుండి లెక్కలు తెలీనివారినుండి వ్యాపారులు బాగా డబ్బుచేసుకుంటున్నారు.

దేవలమ్మ నాగవరములో పాఠశాల వార్షికోత్సవం

దేవలమ్మ నాగవరము, ఏప్రిల్ 9

ఈమధ్య దేవలమ్మ నాగవరము గ్రామ ప్రా. పాఠశాలవార్షికోత్సవం జరిగినవ ప్రకారము జరుపబడెను.

జండావందనమును శ్రీ భాజా మొహిసొద్దీన్ ప్ర. ఉ. తర్వాత ఆటలపోటీలు ఉ 8-30 నుండి జరిగినవి.

శ్రీ గుమ్మి అనంతరెడ్డి అధ్యక్షులు పంచాయతి సమితి చౌటుప్పలగారికి స్వాగతము చెప్పలేకపోయింది. 11 గంటలకు తల్లితండ్రుల సమావేశము శ్రీ వరకాంతం నారాయణరెడ్డి సర్పంచ్ గారి అధ్యక్షతన జరిగినది.

శ్రీ గుమ్మి అనంతరెడ్డి అధ్యక్షులవారు తమ వ్రాసంధోపన్యాసములో విద్యాభివృద్ధికై ప్రజలు ఉపాధ్యాయులువస్పరం కృషిచేయాలనివారి వారి బాధ్యత గురించి తెలిపిరి.

శ్రీ లక్ష్మారెడ్డిగారు కాలువను లకికి పంపించడములో తల్లితండ్రులు ఎక్కువ శ్రద్ధగైకొనవలయుననిసలహా ఇచ్చిరి. శ్రీ యం. లక్ష్మారావుగారు కూడా ఉపన్యసించిరి. పాఠశాలభవన నిర్మాణమునకై రు. 600 చాతలు చందాలు వ్రాసిరి. పాయంత్రము శ్రీ గుమ్మి అనంతరెడ్డి అధ్యక్షులు పంచాయతి సమితి చౌటుప్పలగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగెను. సాంస్కృతిక కార్యక్రమము జరుపబడెను. శ్రీ కె. లింగయ్య, శ్రీ మిర్జా మహమూద్ అలీబేగ్. శ్రీ వి. రాంచంద్రారెడ్డి, శ్రీ టి రామకృష్ణయ్యగారలు ఉపన్యసించిరి. శ్రీ వి. రాంరెడ్డి ఉపాధ్యాయుల వారికే ధన్యవాద సమర్పణ జరిగెను.

...—

ప్రాథమికఆరోగ్యకేంద్ర భవన ప్రారంభోత్సవం

యాచారంలో ప్రజాళికల మంత్రి శ్రీ రంగారెడ్డిచే

హైద్రాబాద్, ఏప్రిల్ 9

హైద్రాబాద్‌కు 30 మైళ్ళదూరంలోని ఇబ్రహింపట్టణం తాలూకా యాచారంగ్రామంలో నెలకొల్పబడ్డ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనానికి యిటీవల రాష్ట్రప్రణాళిక సమాచార శాఖల మంత్రి శ్రీ పిడతలరంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. హైద్రాబాదు జిల్లాపరిషత్తు అధ్యక్షులు డా॥ లక్ష్మీనరసయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

సంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఆనందరెడ్డి యాచారం గ్రామంలో మంత్రి శ్రీ పి. రంగారెడ్డికి స్వాగతంచెప్పారు. శ్రీ జగన్మోహన రెడ్డి (ఎం.ఎల్.ఏ) అధికారులు, అనధికారులు ప్రారంభోత్సవానికి హాజరైనారు.

ఇబ్రహింపట్టణంబ్లాక్ 1956ఏప్రిల్ లో ప్రారంభించబడింది. దీనిలో 1,04,150 జనాభాగల 38 గ్రామాలు వున్నవి. 52 సంచాయతీలతోపాటు ఇబ్రహింపట్టణం టౌన్ కమిటీ సంచాయతి సమితి బ్లాక్ ప్రాంతంలో చేరివున్నవి. కార్యక్రమ అధ్యక్షులు డా॥ లక్ష్మీనరసయ్య మంత్రిని సభికులకు పరిచయంచేసి జిల్లాపరిషత్తు, దాని అధీన సంచాయతీసమితులు చేసిన కృషిని పాధించినప్రగతినివివరించారు. రాష్ట్రప్రణాళిక మంత్రి శ్రీ రంగారెడ్డి చేసిన ప్రసంగంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంగురించి వివరించి దీనిని ఆస్పత్రితోను ఔషధశాల(డిస్పెన్సరీ)తోను పోల్చడం పొరపాటన్నారు.

గ్రామీణఆరోగ్య కేంద్రసిబ్బందితో సహకారం పొందాలని గ్రామంలోని వ్రతికుటుంబము తాము నివసించే యిండ్లను శుభ్రంగా వుంచుకొనుటయే కాక తమవూరును అందంగా కళకళలాడే టట్లు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. తర్వాత డా॥ లక్ష్మీనరసయ్య సభలో ప్రసంగించారు.

—

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం.4890.

హైద్రాబాద్, ఏప్రిల్ 9

బంగారం	140-00
ఆర్నోమెంటులు	140-25
నవరత్న	94-50
వెండి 100 తు.	288-00
చిల్లర	2-87

ఆర్. టి. సి. పై అనంతరామకృష్ణ కమిటీ నివేదిక

ఆర్. టి. సి ఉద్యోగుల సంఘం పరిశీలించు చున్నదని

శ్రీ అంజయ్య వెల్లడి

హైద్రాబాదు, ఏప్రిల్ 9

ఆర్. టి. సి లోగాని లేక యితర ప్రభుత్వ శాఖల్లోగాని అవినీతిని మన్నించక దానిని నిర్మూలించుటకు గట్టి చర్యలు తీసుకోవాలని నిన్న హైదరాబాద్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. ఎల్. అంజయ్య అంగీకరించారు.

ఆర్. టి. సి. పరిధేయ విధానముపై అనంత రామకృష్ణ కమిటి సమర్పించిన నివేదికమగూర్చి మాట్లాడుచూ అందరి పెక్కు విషయాలను సంఘము పరిశీలించుచున్నదని ఆయన చెప్పారు.

ఆర్. టి. సి. ఆదాయములో దాదాపు 80 శాతం యేదో ఒక విధంగా వ్యర్థమగుచున్నట్లు అనంత రామకృష్ణ కమిటి నివేదికలో వెల్లడించబడింది. అవినయాన్ని ప్రస్తావించి అట్టి వృథావ్యయాలు ప్రతి శాఖలో వున్నాయని ఆర్. టి. సి. విషయంలో యీ దుబారా ఖర్చు బహిర్గతమయింది కాని మిగతా శాఖల విషయంలో కూడ యిట్టి దుబారా ఖర్చులున్నట్లు తెలియుచున్నదని శ్రీ అంజయ్య అన్నారు. 80 శాతం దుబారా ఖర్చును గూర్చి ప్రస్తావిస్తూ అది తప్పుడు సమాచారాలపై ఆధారపడి అంచనా కట్టబడిందని బస్సులలో అధిక ప్రయాణీకులను యెక్కించుకొనుట విషయంలో రహస్య సర్వే చేయించాలని, వాటిలో ప్రయాణీకుల క్రమసంఖ్యలో యెక్కించుకోబడుటలేదని, యీ విషయమై కార్పొరేషన్ యేనిర్ణయం చేసినా అది ప్రజలలో దురభిప్రాయాన్ని కలిగిస్తుందనియనవన్నారు.

భారతదేశంలో బియ్యం ఉత్పత్తి

1980-81 లో ఎకరం దిగుబడి పెరుగుదల

ఎర్నాకులం, ఏప్రిల్ 9

1980-81 లో భారతదేశములో సగటున ఎకరానికి 887 పౌండ్లబియ్యం ఉత్పత్తి కాగా 1980 81 లో 900 పౌండ్ల బియ్యం ఉత్పత్తి అయినది. 1980-81 లో 887 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తిఅయినటుల అధికారుల అంచనా ఇది. క్రితం సంవత్సరం కంటె 80 లక్షల టన్నులు అధికం.

కేంద్ర ఆహార ఉపమంత్రి ఎ. ఎం. థామస్ ప్రెస్ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని తెలుపుతూ మద్రాస్ రాష్ట్రంలో ఎకరానికి 1844 పౌండ్ల పండించబడి ఇతర రాష్ట్రాలకన్నా అధిగమించిన దన్నారు మద్రాస్ తర్వాత కేరళమస్తుంది కేరళలో ఎకరానికి 1288 పౌండ్ల ఉత్పత్తి సాధించబడింది, ఆతర్వాత వరుస క్రమంలో ఆంధ్ర ప్రదేశ్, పశ్చిమ బెంగాలు వస్తాయి. గడచిన మూడు సంవత్సరాలలో వర్షాభావంవల్ల పశ్చిమ బెంగాల్‌లో పరిపంట దెబ్బతిన్నది. తూర్పు రాష్ట్రాలలో పరిపంట బాగుగా ఉన్నది.

ప్రకటన

ఇందుకు సంబంధించిన వారందరకు తెలియజేయునదేమనగా కందికొండ వీరయ్య, దానయ్య మరియు నర్సింహ ముగ్గురు అన్నదమ్ములు కలసి వారికి కంపరీజార్, లోయర్ పల్లి సికింద్రాబాద్‌లో గల పూర్వీకుల ఆస్తి ఇంటి నెం. 1119 ని వాకిలింటు అయిన శ్రీమతి కాటి వెంకమ్మ కొడుకు శివయ్య కలసిగూడ. సికింద్రాబాద్ వారికి అమ్ముటకు నిశ్చయించుకొని అగ్రిమెంటు వ్రాసియిచ్చియున్నారు.

1-9-91

కావున ఎవరయిన ఏవిధమైన అభ్యంతరములు, హక్కులు, కాట్లు మున్నగు కారణములవల్ల అమ్మకమునకు అభ్యంతరములు చూపేవారు ప్రకటన తేదీనుండి వారములోపలలోపున దిగువ సంతకము చేసినవారికి తమ అభ్యంతరములు అందజేయవలెను.

శ్రీ వెంకటపదన్ ఆబిడ్‌రోడ్ హైద్రాబాద్-(ఆం.ప్ర) } ఇట్లు శ్రీ ఎన్. నరసింహాయ్యంగార్ అడ్వొకేట్.

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మీసైజు 187 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు- నవల (తెలుగు అనువాదము) డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 2-00

మేనేజరు,

గోలకొండ పత్రిక

అప్పర్ బజార్ రోడ్, హైద్రాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

జార్ ప్రొడక్షన్స్ రేష్మి-రుమాల్

తా॥ వకిల్, మనోజ్, కమల్‌కపూర్, పద్మి, మారుతి, శివరాజ్, కె. యన్. సింగ్

నిర్మాత: తేజ్‌నాథ్ జార్.

దర్శకత్వం: హార్ శుక్ భట్ సంగీతం: బాబుల్

ప్రభాత్ హైద్రాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-30 మరియు 9-30.

— మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల.

కార్మిక ప్రజల ఆర్థిక స్థితి

బాగు చేయబడగలదని

ఒరిస్సా కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానం

కటక్, ఏప్రిల్ 9

కైగ్యవసులు కష్టించి పనిచేసే తన్వంగల ఒరిస్సా ప్రజలు భవిష్యత్తు వైపు ఆశాజనకంగా చూడగలిగేలా కార్మిక ప్రజల ఆర్థిక పరిస్థితి బాగు పడేలా నూతన విశ్వాసాన్ని కల్గించుటకు ఒరిస్సా కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో వాగ్దానంచేస్తున్నది

పొలాలలో, ఫ్యాక్టరీలలో, గనులలో పనిచేసే కార్మికులు జీవనరులు వివిధ వర్క్‌షాపులలో పనిచేసే కళాకారులు లాభపడేలా ప్రభుత్వ వ్యవస్థ పునర్ నిర్మాణం చేయబడగలదని ఈప్రణాళికలో పేర్కొనబడినది.వివిధ ఉత్పత్తి రంగాలలో పనిచేసేవారికి నిలకడస్థిమితత్వం కలిగించేందుకుతోడ్పడగలదని ఒరిస్సా కాంగ్రెస్ వాగ్దానం చేస్తున్నది.

యార్కు నగరంలో భారతీయ విద్యార్థులు

లండన్, ఏప్రిల్ 9

బ్రిటిష్ కౌన్సిల్ ఆధ్వర్యాన యార్కు నగరంలో విద్యాభ్యాసం చేస్తున్న 19 మంది విద్యార్థులలో ఇద్దరు భారతీయ విద్యార్థులున్నారు. వారి పేర్లు శ్రీ వి. పి. ఆనంద్ (ఢిల్లీ) డాక్టరు సోమసుందరం (మద్రాసు) ఈ 19 మంది 11 దేశాల విద్యార్థులు. యార్కు నగరంలోని వ్యవసాయ చార్ల కుటుంబాలతో యీవిదేశాల విద్యార్థులు నివాసముండి విద్యాభ్యాసము చేస్తున్నారు.

సాహిత్య గోష్ఠి

విశాఖపట్నం, ఏప్రిల్ 9

విశాఖ రచయితల సంఘ ఆధ్వర్యాన "రచయిత - సమాజము" అను అంశముపై హిందూ రీడింగు రూమ్‌లో 2-4-61 సాయంకాలము సాహిత్య గోష్ఠి జరిగింది.

రచయితల సంఘ కార్యదర్శి శ్రీ మసూనా రచయితల సంఘ భావి కార్యక్రమాలు వివరించుతూ మాట్లాడారు "రచయిత-సమాజము" అను అంశముపై జరిగిన గోష్ఠిని ప్రసిద్ధ నాటక రచయిత శ్రీ అంగర సూర్యారావుగారు నిర్వహించారు.

శ్రీయుతులు అంగర వెంకట కృష్ణారావు, గణపతిరాజు, అచ్యుత రామరాజు, తె. యస్. ఆర్. యల్. నారాయణమూర్తి, బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు, మల్లాది రామచంద్రశాస్త్రి గోష్ఠిలో ప్రసంగించారు. విద్వాంసులగు పలువురు పౌరులు, రచయితలు సభకు వచ్చారు.

బ్రిటన్‌నుంచి భారత దేశం విమానాల కొనుగోలు

లండన్, ఏప్రిల్ 9

ఈసంవత్సరం మొదటి 2 నెలల్లో బ్రిటన్ నుంచి పౌ 2,69,00,000 ల విమానాలూ విమానాల భాగాలూ విదేశాలకు ఎగుమతి అయినవి. ఫిబ్రవరిలో భారత దేశానికి పౌ 4,21,000 ల విమానాలూ విమానాల భాగాలూ ఎగుమతి అయినవి. ఆరెండు నెలల్లో బ్రిటన్ నుంచి విమానాలను ఎక్కువగా కొన్న దేశాలలో భారత దేశానికి వాలుగవ స్థానము ఫిబ్రవరిలో బ్రిటన్‌నుంచి వీటినికొన్న దేశాలలో భారతదేశానికి మూడవ స్థానం.

లేఖావళి

ప్రభుత్వ గాన కళాశాల

అయ్యా!

హైద్రాబాదులోని ప్రభుత్వ గాన కళాశాలతో హిందూస్థానీ గాత్రిసు నకు నియమింపబడిన లెక్చరర్ల నియామకము తృప్తికరముగా లేదు. డిప్లొమా కోర్సులకు ఉన్నత తరగతి గాయక శ్రేష్ఠులను బోధకులుగా నియమించి విద్యాలయము నుండి ఉన్నత విద్యార్థులను తయారు చేయు రీతిగా ప్రభుత్వము వారు చర్యలు తీసుకొనవలెనుగాని ఎవరో అనుభవము లేని కుర్రిగారును హిందూస్థానీ లెక్చరర్లుగా నియమించుట భావి తరగతి విద్యార్థులకు ఎంతయో నష్టదాయకము. హిందూస్థానీ శాస్త్రీయ సంగీతమునందు నా గత 65 సంవత్సరముల జీవిత కాలములో భారత దేశ సుప్రసిద్ధ హిందూస్థానీ గాయకులందరి గానమునూ దాదాపు విని యున్నాను. వారెవ్వరునూ పుస్తక పరిమిత జ్ఞానముతో గాయకులై వుండలేదు. గురు శుశ్రూషచేసి, దేశము నందలి వివిధప్రాంతములు పర్యటించి, అనేక కష్టనిష్ఠురములు కోర్చి వివిధ బాణీల నాకళింపుచేసుకొని దేశకాల పాత్రానుసారముగా యోగ్యమైన సాధనా బలముచే జ్ఞానసముపార్జనము చేసి ఉత్తమ తరగతి గాయకులుగా రూపొందగలిగిరేగాని, కేవలముడిగ్రీల కొరకుగాని, ఇంగ్లీషు డిగ్రీల కొరకుగాని ప్రయత్నించిన వారెవ్వరూ సంగీత కళాకారులుగా రూపొందినట్లు నా యనుభవములో చూచి యుండలేదు. యిట్టి ప్రభుత్వ కళాశాలలలో కనీసం ఏ కొద్ది మందైనూ కళాకారులుగా తయారు కాగలుగునట్లు బోధనా పద్ధతి అవలంబింపవలెనుగాని లేని యెడల దేశమునకు కలుగు ప్రయోజనమేమి? ప్రస్తుతము కళాశాలలో హిందూస్థానీ గాత్రి బోధకులుగా పని చేయుచుండిన శ్రీ సి. పాండ్. భీమశంకర్ తీ విశాలాంధ్ర దేశము నందేగాక, భారతదేశము నందలి వివిధ రాష్ట్రములందునూ అనేక పర్యాయములు పర్యటన చేసి తన సాదనా బలసంపత్తులచే ఔత్తరాహికులను గూడ "సలామ్" అనిపింప గలిగి అంధ్రుల కీర్తిప్రతిష్ఠలు యినుమడింపజేసిన ఉత్తమ హిందూస్థానీ గాయక విద్వాంసులుగా హైదరాబాదు అంతటనూ ప్రసిద్ధి వహించి యున్నారు. నిజమునకు తెలుగు జాతి వారికందరికీ గర్వకారణము కాగల యిట్టి ఉత్తమ తరగతి గాయక శ్రేష్ఠులను ఆంధ్ర ప్రభుత్వము తగిన రీతిగా గౌరవించి తమ్ము తాము గౌరవించుకొనవలసినది. వీరి గానమును అనేక పర్యాయములు వాకు వినుట తటస్థించి, తెలుగువారని తెలిసి మొదటిలో ఆశ్చర్య చకితుడనైతిని. పూర్వము నేను వినియున్న ఆనంద్యాక ఉత్తమ హిందూస్థానీ గాయకులొక్కరే వీరి గానమును వినిన విదవ స్మృతి పథమునకు వచ్చిరనుటలో అతిశయోక్తి ప మాత్రమునూ లేదని మనవి. వారి గాన వైదుష్యమునూ, యోగ్యతలు, అనుభవము దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వము వారున్నూ, డిపార్టుమెంటు అధికారులున్నూ ఉచితమైన స్థానము కల్పించి, హిందూస్థానీ సంగీత రసిక లోకమునకున్నూ, విద్యార్థి బృందమునకున్నూ హితము కలుగజేయ ప్రభుత్వమును కోరుచున్నాను.

ఇట్లు

నల్లకుంట 9-4-61 గోవిందరావు దేశ్‌పాండే.

మంచిర్యాలలో శ్రీరామనవమి మహోత్సవాలు

మంచిర్యాల, ఏప్రిల్ 9

మంచిర్యాల యంగ్ మెన్సు అసోసియేషన్ వారి ఆధ్వర్యాన 25-3-1961 నుండి మూడురోజులు శ్రీ శ్రీరామ నవమి మహోత్సవములు శ్రీ ఎ. రామచంద్రరావుగారి యింటిలో బ్రహ్మాండముగా జరిపింపబడినవి. మొదటిరోజు శ్రీ శిష్టాసుబ్రహ్మణ్య శాస్త్రి, రాజమండ్రిగారి కర్నాటక సంగీతకచేరి రెండవరోజు శ్రీ యం.వి. యస్. ఆచార్యులుగారి హిందూస్తానీ సంగీతకచేరి మరియు శ్రీడోలారాం అండ్ పార్టీ వారిభజన 3వరోజు శ్రీ మోటూరి లక్ష్మీరాజం అండ్ పార్టీ వారిచే బుర్రకథ జరిపించబడింది. రెండు వందలమందికి అన్నదానం చేయబడినది. అధ్యక్షులు శ్రీ బి. రామారావుగారు ఉత్సవాలను గురించి మాట్లాడారు. శ్రీ సాంఖ్యిరావు, కార్యదర్శిగారు మూడురోజుల కార్యక్రమాలకు అయిన జమాఖర్చుల పట్టిక చదివి వినిపించారు. శ్రీగుండా రాములుగారుఉత్సవాలప్రాశస్త్యాన్ని గురించి మాట్లాడారు. ఉపాధ్యక్షులు ఎస్. ఎల్. కాంతంగారి కృతజ్ఞతాభివందనములతో ఊరేగింపుతో మూడు రోజుల ఉత్సవాలు జయప్రదంగా ముగింపబడినవి.

హైదరాబాద్ పిలుపు

మీ బాధల నివారణ కొఱకు

(హైదరాబాదులో ఒక రోజు ఎక్కువ ఉండెదరని గమనించగలరు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

సంప్రదించండి

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోరకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగుదీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైద్రాబాదు నందు ప్రతి నెల 10 వ తేదీ (ఉ॥ 10-0 నుండి 1-0 గం॥ మరియు సా॥ 4-0 నుండి 7-0 గం॥) తాజ్‌మహాల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 55591)

11 తేది ఉ॥ 7-30 నుండి 12-30, సా॥ 4-0 నుండి 6-0 గం॥

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్లక్ష్యతాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

సిద్దిపేట తాలూకాలో వడగండ్ల తుఫాను

సిద్దిపేట, ఏప్రిల్ 9

సిద్దిపేట తాలూకాలో వడగండ్ల తుఫానులవల్ల పెక్కు కుటుంబాలు బాధపడ్డవి. ముఖ్యంగా చౌదారం, మేడ్‌పల్లి, దగ్గపల్లి, కోడూరు ప్రజలు బాధపడ్డారు. శ్రీయుత పి వి రాజేశ్వర్ రావు ఎం. ఎల్. ఏ సెక్రెటరీ రింగారెడ్డి గారు ఈ సంఘటన గురించి ఉపముఖ్యమంత్రిగారికి విన్నవించారు వడగండ్ల తుఫాను వలన ఒక బీదముదుకూరి రంగయ్య మరణించాడు ఈ సంఘటన యొక్క వివరములు ఇవి: ఒక విద్యుచ్ఛక్తి సబ్ స్టేషన్ యొక్క స్తంభము నేలకూలెను. రంగయ్య కరీంనగరమునుండి వచ్చుచున్న డీలక్స్ బస్సును ఆపి బస్సుయొక్క మార్గము నిమిత్తమై విద్యుచ్ఛక్తి తీగెను జరిపెను. బస్సు వెళ్ళిన తర్వాత సిద్దిపేట మార్గమునుంచి ఒక లారీవచ్చి విద్యుచ్ఛక్తి తీగెలకు తాకెను. రంగయ్య లారీముందుపడిపోగా లారీముందునకు సాగిపోయెను. శ్రీ బి. కె. వెంటయ్య డిప్యూటీ కలక్టర్ గారు. శ్రీవిశ్వేశ్వర్ రాజ్ ఆసిస్టెంట్ కలక్టర్ దారు శ్రీకృష్ణకుమార్ డి వై. ఎస్. పి. ఈశ్వర్ ఎస్ ఐ. పోలీస్‌గార్లు వెళ్ళి శవాన్ని పరీక్షనిమిత్తమై పంపిరి. శ్రీ వెంటయ్యగారు చనిపోయిన రంగయ్య యింటికివెళ్ళి అతని భార్య మరియు పిల్లవాణ్ణి ఓదార్చి వితంతువు జీవిత ఆధారానికై ప్రభుత్వమునకు వ్రాసి సహాయము చేయుదునని వాగ్దానము చేసిరి.

స్తంభమునకు చాలా ఆధారభూతమైన సిమెంట్‌ను పనివాండ్లు సక్రమముగా వినియోగించక డబ్బు ఆశకై దుర్వినియోగ పరచుచున్నారు. రైతులుకూడ భూములకు నీటి పారుదలకై విద్యుచ్ఛక్తి గురించి ప్రభుత్వం వారికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నను చర్యతీసుకొనలేదు. ఇకనైనను యిట్టి దుస్సంఘటనలు జరుగకుండ బీదప్రజానీకానికి తోడ్పడగలరని ప్రభుత్వము వారిని ప్రజలు ఆశించుచున్నారు.

విద్యాబోధనకు ఉపయోగపడే టెలివిజన్ కేంద్రాలు

లండన్, ఏప్రిల్ 9

సుశిక్షితులైన ఉపాధ్యాయులూ, పరికరాలూ లేని దేశాలలో విద్యాబోధనకు ఉపయోగపడే టెలివిజన్ యంత్రాలను యునైటెడ్ కింగ్డమ్‌లోని ఒక సంస్థ అమ్ముతోంది స్టుడియో భవనమూ, రికార్డర్ల వంటివన్నీ కలిసి పౌ॥ 10,000 లు అవుతుంది. విద్యాబోధనకు అనుగుణంగా తయారు చేశారుఈయంత్రాన్ని. పాఠశాలలలో మాత్రమేకాక, వయోజనవిద్య,ప్రజారోగ్యం, వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు కూడా ఉపయోగపడుతుంది. మీడియమ్ టెలివిజన్ యంత్రము ఇది. ఉద్దేశించేచోటుకు తప్పితే ఇతర ప్రాంతాలకు ఈ కేంద్రం నుంచి ప్రసారమయ్యేకార్యక్రమాలు వెళ్ళవు కనుక ఈ యంత్రంతో విద్యాబోధన చెయ్యడానికి పెద్ద పెద్ద భవనాలను సిద్ధంచేయవలసిన అవసరం ఉండదు.

నగర వార్తలు

వివేక నగర్‌లో శ్రీరామ నవమి- శ్రీ హనుమాన్ జయంతి

వివేక నగరమునందలి శ్రీ సీతారాంజనేయస్వామి వారి దేవస్థానము వద్ద శ్రీరామనవమి- శ్రీ హనుమాన్ జయంతి సప్తాహ మహోత్సవములు శ్రీ మారుతీ భక్తసంఘము ఆధ్వర్యమున మార్చి 31నుండి ఏప్రిల్ 2 వరకు జరుపబడెను. హరికథలు, ఉపన్యాసములు, గానసభలు, నృత్యములు మొదలగు కార్యక్రమములు నిర్వహించబడినవి. మార్చి 27న "అఖండ నామసంకీర్తనము" జరిగెను.ఏప్రిల్ 2న పందలకొలది పేదలకు అన్నదానము జరిగెను.

కామాటి పూరాలో ఆంజనేయ జయంతి

శ్రీపాఠశాల ఆంజనేయ మందిరము కామాటిపూర్ చేరూన్ దూన్ బావులిలో 1 ఏప్రిల్ నుండి 4 ఏప్రిల్ వరకు ఆంజనేయ జయంతి మహోత్సవము ఘనంగా జరిగినది. ఉత్సవములో అధిక సంఖ్యలో స్త్రీ పురుషులు పాల్గొన్నారు. సభకు అధ్యక్షత వహించిన తీయబడినది. సభానంతరము తర్వాత అంగరంగవైభవము జరిగినది

రెండవరోజు పంచవర్ష ప్రణాళికా శాఖవారి వైపున సినిమా చూపబడినది. మూడవరోజు సంగీతసభ కాలక్షేపము జరిగింది. దీనిలో చాలా మంది సంగీత కళాకారులు పాల్గొని తమ మనోహర మధుర పాటలు మరియు భజన చేసి ప్రేక్షకులను జనసమూహమును సంతోషపెట్టినారు.

ఆరుభారత పాజెక్టులకు 46 కోట్ల రూపాయల సహాయము

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

అమెరికా పి ఎల్ - 480 నిధులనుండి ఆరు వేరు వేరు పథకాలకు మొత్తము 46 కోట్ల రూపాయలు అప్పు ఇండియాకు సమకూర్చే పథకం అమెరికాపై అమెరికా భారత ప్రభుత్వాల ప్రతినిధులు సంతకాలు చేసుకొన్నారు.

ఈ అప్పులను చంద్రపుర (21 కోట్ల 50 లక్షల రూపాయలు), బరౌనీ (1 కోటి 30 లక్షల రూపాయలు) థెర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాలకు, బారాపాని జలవిద్యుత్పథకానికి (6 కోట్ల 40 లక్షల రూపాయలు), దుర్గాపూర్, కాన్పూర్ థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాల విస్తరణకు (దుర్గాపూర్ 8 కోట్ల 40 లక్షల రూపాయలు, కాన్పూరు 95 లక్షల రూపాయలు), ట్రాంబే ఎరువుల ఫ్యాక్టరీ విస్తరణకు (18 కోట్ల 40 లక్షల రూపాయలు) అయ్యే స్థానిక ఖర్చులకు వినియోగిస్తారు.

ఈ ఒడంబడికలపై భారతప్రభుత్వ ఆర్థికమంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీఎన్. సి. సేన్‌గుప్త అమెరికా సాంకేతిక సహకార సంస్థ (టి సి ఎం.) డిప్యూటీ డైరక్టరు శ్రీ జాన్ డి. జాన్సన్ సంతకాలు చేశారు.

ఈ పథకాలకు అయ్యే ఖర్చంతా అమెరికాయే భరిస్తున్నది. వీటికి విదేశీ నూరకపు ఖర్చులు 5 కోట్ల 79 లక్షల డాలర్లు అమెరికా అభివృద్ధి పరపతి నిధి (డి. ఎల్. ఎఫ్.) నుంచి అప్పుగా ఇవ్వటానికి ఇదివరకే ఒప్పందాలు జరిగినవి ఈ డి. ఎల్. ఎఫ్. ఋణాలన్నింటినీ రూపాయలలోనే చెల్లించవచ్చును.

ఈధాన్య ఇండియాలోని దామోదర్ వ్యాలీలోని చంద్రపుర విద్యుచ్ఛక్తి యంత్రము 2,50,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయగలదు భారతదేశములోనెల్లా గొప్ప పారిశ్రామిక ప్రాంతమైన ఇక్కడ 1965-66 సంవత్సరాలలో ఏర్పడే విద్యుచ్ఛక్తి తరుగు (8,12, 000 కిలోవాట్లు)తో చంద్రపుర యంత్రము కొంతవరకు భర్తీ చేస్తుంది.

అస్సాంలోని బారాపాని పథకము ఈ రాష్ట్రములోని సహజ సంపదల సద్వినియోగానికి, తద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడగలదు. బొగ్గు, సున్నపురాయి, అల్యూమినైట్, క్లే (ఇంకమన్ను) చమురు, నేచురల్ గ్యాస్, గనులకు, కొయ్య గుజ్జు, కాగితం, ప్లయిఉడ్, నిర్మాణ సామగ్రికి దోహదమిచ్చే పెద్దపెద్ద అరణ్యాలకు అస్సాం ప్రసిద్ధి. ఈ రాష్ట్రములో ఉద్యోగ కల్పనకు, ఆదాయానికి ముఖ్యాధారమైన వీటి అభివృద్ధికి విద్యుచ్ఛక్తి లోపం పెద్ద ఆటంకంగా ఉన్నది.

ఉత్తర్ బీహార్‌లోని 50,000 కిలోవాట్ల థర్మల్ విద్యుదుత్పాదక యంత్రము, ఈ సహాయంతో ఇంకా అధికంగా అక్కడి ప్రజల, పరిశ్రమల అవసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయగలుగుతుంది. ఈ ప్రాంతంలో జన సాంద్రత హెచ్చు. ప్రస్తుతం అక్కడి పెంచదగిన ఫ్యాక్టరీలు, ఉక్కు రోలింగు, మిల్లులు, భారీ నిర్మాణ సామగ్రి, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాగితం మిల్లులకు తగిన విద్యుచ్ఛక్తి లభించటంలేదు.

పశ్చిమ బెంగాలులోని దుర్గాపూర్ విద్యుత్ కేంద్రం విస్తరణవల్ల ఈ పారిశ్రామిక ప్రాంతపు విద్యుచ్ఛక్తి అవసరాలు సీమితం. కాన్పూరు విద్యుత్ కేంద్రం విస్తరణ ద్వారా అక్కడ ఒక పారిశ్రామిక విభాగంలో విద్యుచ్ఛక్తి అవసరాలు పూర్తిగా తీరగలవు.

ఇండియా మూడవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయోత్పత్తులు 30 శాతం వృద్ధి చేసుకోవాలని వేసిన అంచనాల వృద్ధిలో ట్రాంబే ఎరువుల ఫ్యాక్టరీ అధిక ప్రాముఖ్యం వహిస్తుంది మూడవ ప్రణాళిక అంచనాల ప్రకారం నత్రజని ఎరువుల ఉత్పత్తిని మూడు రెట్లు భాస్వరం ఎరువులను నాలుగు రెట్లు అధికం చేయవలసి ఉంటుంది.

ఇప్పటికి అమెరికా ఇండియాకు చేసిన మొత్తం సహాయం 1583 కోట్ల 91 లక్షల రూపాయలు. (110 కోట్ల 40 లక్షల డాలర్లు).

ఎ. సి. సి. కార్మికుల రక్షణ డ్యూటీ

మంచిర్యాల, ఏప్రిల్ 9

ఇక్కడ ఎ. సి. సి. లో పనిచేయుచున్న కార్మికులు చాలా మంది మేనేజ్‌మెంటు యిచ్చిన వర్కు గృహవసతిని ఏర్పాటుచేయలేదు కార్మికులు కాలనీకి దూరంగా గుడిసెలలో నివసించుచున్నారు. కనీసం మైలు దూరంనుండి నీళ్ళు తెచ్చుకోలేక చాలా బాధలు పడుతున్నారు.

త్వరలో కార్మికులకు గృహవసతి ఏర్పాటు చేయాలని ఎ. సి. సి. మేనేజ్‌మెంటును కోరుతూ ఎ. సి. సి ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ రఘురాములు విజ్ఞప్తి చేస్తున్నారు.

న్యూయార్కులో భారతీయ చిత్రకారుని చిత్రకళా ప్రదర్శన

న్యూయార్కు, ఏప్రిల్ 9

భారతీయ చిత్రకారుడు శ్రీ సుధీర్ ఖ. ముఖర్జీ తాను ప్రదర్శించిన చిత్రకళా ప్రదర్శనను యెంతోమంది తిలకించి శ్లాఘించారందుకు తనకు "మహానందం" గా ఉన్నదని అన్నారు.

గత సోమవారం సాయంత్రం ప్రారంభమయిన ఈప్రదర్శనను అమెరికను చిత్రకారులతో సహా 200 మందికి పైగా తిలకించారు.

భారత కాన్సుల్ జనరల్ శ్రీ ఎస్. కె. రాయ్ ఆ ప్రదర్శనను లాంఛన పూర్వకంగా తెరిచారు.

న్యూయార్కులో తన చిత్రపటాలు ప్రదర్శించడము ఇదే తొలిసారి అనీ వాస్తవిక చిత్రకళాకారులు, కళాభిమానులు వారిని మెచ్చుకొనటం తనకెంతో ఆనందాన్ని కలిగించినదని శ్రీ ముఖర్జీ అన్నారు.

"నేను అనేకచోట్ల నా చిత్రకళను ప్రదర్శించాను. కాని న్యూయార్కు నగరం ప్రపంచ చిత్రకళా రాజధాని లాంటిది" అని అన్నారాయన.

కవి, గాయకుడూ అయిన ముఖర్జీ మేసచుసెట్సులో స్టాక్‌బ్రిడ్జి స్కూలులో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. బెంగాల్‌లో జన్మించిన ఆ చిత్రకారుడు దక్షిణభారత దేశంలోని లారెన్సుస్కూలులో ఆర్టిస్టు-టీచరుగా పనిచేస్తూ సెలవు తీసుకొని అమెరికా విదేశాంగశాఖ వినిమయ కార్యక్రమము క్రింద ప్రస్తుతము అమెరికాలో ఉన్నారు.

అన్నిటికంటే సాంస్కృతిక వినిమయము అతి ముఖ్యమయినదని స్వానుభవము వలన తెలుసుకోగలిగానని ముఖర్జీ చెప్పారు.

ప్రస్తుతం అమెరికాలో భారత దేశాన్ని గురించి యెక్కువగా అవగాహన చేసుకొనడమే దాని విలువకు ప్రబలతాత్పర్యమని అన్నారాయన.

టాంగిల్ వుడ్ సమీపాన సంగీత కార్యక్రమాలు విరివిగా జరిగే వేసంగి విడిదిలో అధ్యాపక పదవి కోసము శ్రీ ముఖర్జీ ఎదురు చూస్తున్నారు. తనకు జాజ్ సంగీతం అంటే ఎంతో ఇష్టమనీ, అమెరికన్ జాజ్ సంగీత విద్వాంసులను కలుసుకోగలిగాననీ ఆయన అన్నారు.

కొన్ని జాజ్ బృందాలలో ఆయన కూడా పాల్గొని భారతీయ తాళాలను వినియోగిస్తూ ప్రయోగాలు చేశారు. అమెరికన్ మధుర సంగీత రీతులలో జాజ్ కూడా ఒకటని ఆయన వర్ణించారు.

మామిడిపల్లిలో యువజన కాంగ్రెసు స్థాపన

లక్సెట్టిపేట, ఏప్రిల్ 9

మార్చి 30 న లక్సెట్టిపేట తాలూకా మామిడిపల్లి గ్రామములో శ్రీ ఎమ్.వి. నర్సయ్య గారి అధ్యక్షతలో 60 మంది యువజనులు సమావేశమై యువజన కాంగ్రెసు కమిటీని ఏర్పాటు చేసుకొనిరి. కమిటీకి అధ్యక్షులుగా శ్రీ నూతి చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ గాలిపల్లి శంకరయ్య, కార్యదర్శిగా శ్రీ వేముసూరి దేవయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ మేరకే రాజలింగం కోశాధికారిగా శ్రీ బండారి రాఘవులు మరో ఆరుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి.

సమావేశములో శ్రీ ఎమ్.వి. నరసయ్య, శ్రీ గోపాలరావు యువజనుల కర్తవ్యాలను యువజన కాంగ్రెసు ఆశయాలను గూర్చి వివరించారు.

(మా.వి)

పంచాయతీ అధ్యక్షుల పదచ్యుతి

హైద్రాబాదు, ఏప్రిల్ 9

విశాఖపట్నం జిల్లా సమితులకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ వై. రామమూర్తి కొన్ని అక్రమాలు చేసినకారణాన ఈనెల 7 నుండి [illegible] నుండి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తరువు నిచ్చింది.

చేబ్రోలు, సీపూడి పంచాయతీల అధ్యక్షులు కూడా ఇదేవిధంగానే పదవులందుండి వలన వారు కూడా పదచ్యుతులు చేయబడినారు.

(మొదటి పేజీ తరువాయి)

శతయోధులతో భూషించినారన్నారు. నాటి విద్యార్థుల్లో అనేకులు యీనాడు ఉపాధ్యాయులైనారు. నానాస్వీసులో కూడ నాటి విద్యార్థులు ఉపాధ్యాయులైనారు నానాస్వీసులో తోడి ఉపాధ్యాయుల సహకారమేకాక, విద్యార్థుల క్రమశిక్షణా, విధేయతలుకూడ సంపూర్ణంగా నాపట్లవుండినవి. నైజాం కాలంలో బాలబాలికా సహ విద్యా పాఠశాలలుకటిలేవు మాగధ్వాలలో వుండినా అడుపంత చెడ్డపేరుకూడ రానందుకు గర్విస్తున్నాను. విద్యార్థుల ప్రశంసిస్తున్నాను. దేశమంతటా ఏదో రాజకీయాల ప్రభావితులై విద్యార్థులు సమ్మెలూ వగైరాలకు పాల్పడ్డారు. కాని నా హయాంలో విద్యార్థులు యేదియేమైనా మనసును కేవలము విద్యకే కేంద్రీకృతంచేసి పాఠశాలకు గౌరవం తెచ్చారు. హైద్రాబాదు నగరం మినహాయించి జిల్లాలూకాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క గద్వాల హైస్కూలులో తప్ప యింకెక్కడా సినిమా ప్రొజక్టరులేదు

"నాహయాంలో విద్యార్థులు ఒక్కసారే ప్రభుత్వము నన్ను ట్రాన్స్‌ఫర్ చేసినందుకు గద్వాల పట్టణంలోని వీధుల్లో "మా సూరిరెడ్డిగారిని మాకు ఉంచండి" అని నినాదాలుచేస్తూ ఊరేగినారు. అంతేకాని యింతే పొరుపపు నినాదాలూ చేయలేదు. నా ట్రాన్స్‌ఫర్‌కు యేరాజకీయాలూ సంబంధంలేదు. అలాఅనుకోడంపొరపాటు. అందరూ నాతో సంపూర్ణంగా సహకరించారు.అందుకుపాఠశాలవారికే కాక, నగరవాసులకూ కృతజ్ఞుణ్ణి. ఈ కానుకలు మా తోడి ఉపాధ్యాయులూ, విద్యార్థుల ఉదారత వాత్సల్యాలకు ప్రతిబింబాలేకాని, నా గొప్పదనానికి మాత్రం కావు" అన్నారు.

అధ్యక్షోపన్యాసంలో శ్రీ వాకాటి రుద్రుడుగారు ఒక సాధారణ పుపాధ్యాయుడుగా వచ్చి, ఇక్కడనే ప్రధానోపాధ్యాయులైనది ఒక్క శ్రీ సూరిరెడ్డిగారే! అన్నారు. పాఠశాలను సర్వతో ముఖాభివృద్ధి గావించడమేకాక, నేటి ప్రభుత్వ రాజకీయ, సాంకేతిక వివిధ రంగాల్లో ఉన్నత పదవులలోకి వెళ్ళి ప్రశంసనీయముగా కీర్తివంతులైనారు శ్రీ రెడ్డిగారి విద్యార్థులేకేలు" అన్నారు.

విద్యార్థి యూనియన్ అధ్యక్షుల అభివందనాలూ, విద్యార్థినుల మంగళహారతితో సభ విజయవంతముగా ముగిసినది.

హెచ్చు తరగతులకు మాత్రమే

నేడు ఉ॥ 10-0 నుండి 1-0 మధ్యన

అడ్వాన్సు బుకింగ్

రాష్ట్రపతిచే బంగారు పతకంపొందిన

ఎల్. బి. ఫిల్మ్స్:

అనూరాధ

ఆంధ్రి ప్రదేశ్ గర్వించదగిన

పూరి ఎయిర్ కండిషన్డు థియేటర్

జమరుద్ మహల్

హైద్రాబాద్ లో

ఏప్రిల్ 14నుండి ప్రారంభం

ప్రవేశ రేట్లనివరములు:- 2-50, 2-0, 1-80, 0-74.

శ్రీమతి సూతాత్రము అన్ని తరగతులయందు ప్రవేశము కలదని గమనించ వలెను.

(Trupix) అన్నపూర్ణ విడుదల.

మీ వస్త్రమునకు అధిక ధరలు చెల్లించవద్దు

మీరు డబ్బు చెల్లించేముందు స్టాంపు వేయబడిన ధరను చూడండి!

ఎంపికైన వస్త్రాలకు ముద్రవేయబడిన చిల్లరధరలు

మిల్లు పేరు	వస్త్రాల వివరము	వర్గం	గ్రేడ్ నెం.	కొలతలు ఇం. గ.	చిల్లర ధర రు. న.పై.
1. హింద్ మిల్స్, బొంబాయి.	కోటింగ్	కోర్స్	754	25"	0.68 గజం
2. ఢిల్లీ క్లాత్ & జనరల్ మిల్స్, ఢిల్లీ.	బ్లీచ్డ్ డ్రిల్	,,	18/1088	28/29"	1.85 ,,
3. ఇందూర్ మాల్వా మిల్స్ ఇందూర్.	గ్రే షీటింగ్	,,	2584	66"	1.75 ,,
4. రాంపూరియా కాటన్ మిల్స్, సిరంపూర్ వ. బెంగాల్.	గ్రే శారి	,,	2224 A	44"×10 గ.	9.88 జత
5. ఫలకియా మిల్స్ కం. లిమిటెడ్; అహమదాబాద్.	బీచ్ ధోతి	మీడియం B	146 2	46"×8 ,,	7.80 ,,
6. స్వదేశి కాటన్ మిల్స్ లిమిటెడ్; కాన్పూర్.	గే శారి	,,	ధనలక్ష్మి	48"×10 ,,	7.94 ,,
7. బిర్లా కాటన్ స్పిన్నింగ్ & వీవింగ్ మిల్స్ లిమిటెడ్ ఢిల్లీ.	గ్రే లత	,,	849 LU	28"	0.49 గజం
8 శ్రీ సజ్జన్ మిల్స్ లిమిటెడ్, రత్లమ్.	గ్రే కోటింగ్	,,	9417	23"	0 91 ,,
9. ధనలక్ష్మి మిల్స్ తిరుప్పూర్.	బ్లీచ్డ్ మెర్సిడైడ్ లాంగ్ క్లాత్	మీడియం A	640	30"	1.04 ,,
10. ఎడ్వర్డ్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్; బొంబాయి.	గ్రే శారి	,,	రాగిణి	48"×10/2 గ.	8.45 జత
11. రాజరత్న నానక్‌భాయి మిల్స్, పెట్లాద్.	బ్లీచ్డ్ ధోతి	,,	4810	48"×10 గ.	7.84 ,,
12. బరోడా స్పిన్నింగ్ & వీవింగ్ మిల్స్, బరోడా.	ప్రింటెడ్ వాయిల్	,,	44360	48"	0.88 గజం
13. ఆశర్వా మిల్స్ లిమిటెడ్, అహమదాబాద్.	బ్లీచ్, కలర్డ్ వైట్ సూరి	,,	72964	29"	1.07 ,,
14. బ్రోచ్ టెక్స్‌టైల్ మిల్స్, బ్రోచ్.	డైడ్ పాప్లిన్	,,	2801